


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 26-10-2025 పేజీలు:17





# ముంచుకొస్తున్న మొంథా...!



- అధికారుల అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశాలు
- ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వాలని సూచన
- ఉత్తరాంధ్ర పై మరింత ప్రభావం
- సహాయక చర్యలు కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు

2వ పేజీలో

## ఆటో నగర్ లో లారీ డ్రైవర్

# దారుణ హత్య...?



- 10 రోజుల తర్వాత హత్య కేసుగా వెలుగులోకి..!
- లారీ క్యాబిన్ లోనే మృతి చెందిన డ్రైవర్
- మృతిపై అనేక అనుమానాలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- 7000 వేలు కోసం హతమార్చిన దుండగులు..!!
- హత్యగా తేల్చిన పోలీసులు ?
- పోలీసుల అదుపులో నిందితులు ?
- గాజువాక పోలీసుల పనితీరు భేష్..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఓ లారీ డ్రైవర్ మృతి పై అతని కుటుంబ సభ్యులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వేరే రాష్ట్రం నుంచి విశాఖపట్నం వచ్చిన ఆ లారీ డ్రైవర్ తన లారీ క్యాబిన్లోని అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటం పట్ల వేరే కారణాలు ఉండి ఉంటాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

తరువాయి 2లో













# ముంచుకొస్తున్న 'మొంథా' తుఫాన్..

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

"మొంథా" తుఫాన్ మరింత ప్రభావం చూపనుందని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడే తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రకర్ జైన్ తెలిపారు. తుఫాను కారణంగా సముద్రం అలజడిగా ఉండి అలలు ఎగసిపడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నదులు, సముద్ర తీరాల్లో చేపలు పట్టడం, అన్ని బోటింగ్ కార్యకలాపాలు నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు. బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం నిషేధించాలని కోస్తా జిల్లాల కలెక్టర్లకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం సహాయక చర్యల కోసం 8 ఎన్డీఆర్ఎఫ్, 9 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

**ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు – సీఎం చంద్రబాబు నాయుడు**

తుఫాన్ కారణంగా రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండని సూచించారు. అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సీఎం అధికారులకు చెప్పారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని, ఆ తర్వాత తీవ్ర వాయుగుండం తుఫానుగా బలపడబోతోందన్నారు. ఈ తుఫానుకు మొంథా అని నామకరణం చేశారని చెప్పారు. తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ నేపథ్యంలో ఆదివారం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తుఫాను తీవ్ర ప్రభావం చూపనుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుంది. కాకినాడ సమీపంలో మొంథా తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుంది. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలి. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలి. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించాలి' అని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ అలెర్ట్‌తో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

**తుఫాన్ వేల అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ శనివారం జిల్లా, మండల, జోనల్ అధికారులతో కలెక్టర్ నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం (తుఫాన్) కారణంగా రాబోయే 72 గంటలు (3 రోజులు) అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ఆస్తి, ప్రాణ, పశు , పంట నష్టం జరగ కుండా అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల ,గ్రామ స్థాయి అధికార యంత్రాంగం అంతా పనిచేసే ప్రదేశాల్లోనే ఉండాలని,అనుమతి లేకుండా పని ప్రదేశం వదలి వెళ్ళ రాదని అన్నారు. ఉద్యోగులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఇప్పటికే ఎవరైనా సముద్రంలోకి వెళ్లి ఉంటే ఒడ్డుకు చేరుకోవడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాను వల్ల భారీ వర్షాలు , పెనుగాలులు వచ్చే అవకాశం ఉన్నందున నది ఒడ్డులో, కొండ వాలులలో, నీటిముంపుకు గురయ్యే పల్లపు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పల్లపు ప్రాంతాల్లో నీరు చేరితే వెంటనే నీటి తొలగింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు రిలీఫ్ సెంటర్ల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని. చెట్లు పడిపోతే వెంటనే తొలగించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,విద్యుత్ కి అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలన్నారు. జనరేటర్లు, డీజిల్ అందుబాటు లో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్. టీమ్ లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో 0891-2590102, 0891- 2590100 నెంబర్లతో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, షిఫ్ట్ ల వారీగా సిబ్బందిని నియమించామని, తుఫాను సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు.



# ఆటో నగర్ లో లారీ దారుణ హత్య..?

(మొదటి పేజీ తరువాయి)

గాజువాక ఆటోనగర్ వెళ్లే రోడ్డు లో నిలిచి ఉన్న లారీ క్యాబిన్లో ఆ డ్రైవర్ మృతి చెందిన ఉండడం పోలీసులు గుర్తించడం జరిగింది. అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ లారీ డ్రైవర్ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. చత్తీష్ గడ్,మాహాసమూన్ జిల్లా,వార్డ్ నెంబర్-6, బూకేల్ గ్రామానికి చెందిన మిరాజ్ హుస్సేన్ (35) తన గ్రామములో తనబార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. చత్తీష్ గడ్ సరాయిపాలి ప్రాంతమునున్న, ఎస్.కె రోడ్ వేస్ వారికి చెందినఒక లారీకి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈనెల 11న చత్తీష్ గడ్ ఏరియాలో తన లారీకి ఇటుకుల లోడ్ చేసుకొని, అన్ లోడింగ్ నిమిత్తం విశాఖపట్నంలో గాజువాక ఏరియాకు రావడం జరిగింది. ఈనెల 12న రాత్రి అతని సోదరుడు నజీబ్ హుస్సేన్ (40) ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో,అనేకపర్యాయాలు ఫోన్ చేయాగా, ఇతని ఫోన్ పనిచేయకపోవడంతో,కంగారుపడ్డాడు వెంటనే ఈ ఈ విషయం ఎస్కె రోడ్ వేస్ యాజమాన్యానికి తెలియజేయడం జరిగింది. వారు గాజువాక ప్రాంతమునున్న వేరే ట్రాన్స్ పోర్ట్ వారికి విషయం చెప్పడంతో, వారు జిపిఎస్ ఆధారముగా, పై నెంబర్ లారి గాజువాక ఆటోనగర్ రోడ్ లో ఉన్నట్లు తెలుసుకొని, వారు లారివద్దకు వెళ్లిచూడగా, లారీ క్యాబిన్లో మిరాజ్ హుస్సేన్(35) చనిపోయిఉండడం గుర్తించడం జరిగింది. వెంటనే విషయం ఎస్.కె రోడ్ వారికి తెలపడంతో, వారిద్వారా మరణవిషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. ఆ తర్వాత మిరాజ్ హుస్సేన్ సోదరులు ఈనెల 15న విశాఖలోని గాజువాక రావడం జరిగింది. తమ సోదరుడు లారీ డ్రైవర్ అయినా మిరాజ్ హుస్సేం మృతి పై అనుమానాలు ఉన్నాయని, కేసు నమోదు చేసి తగు విచారణ చేయాలని గాజువాక పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.




**విచారణ ప్రారంభించిన పోలీసులు..**

లారీ డ్రైవర్ మిరాజ్ హుస్సేన్ మృతి పై అతను కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. చత్తీస్గడ్ నుంచి విశాఖపట్నం వచ్చి గాజువాక ప్రాంతంలో తన లారీ క్యాబిన్లోనే విగత జీవిగా మారడం పట్ల అతను కుటుంబ సభ్యులు సందేహాలు తెలియజేయడంతో ఆ దిశగా కూడా విచారణ ప్రారంభించారు. అనారోగ్యంతో చనిపోయాడా లేదా డబ్బు కోసం ఎవరైనా అతన్ని హత్య చేశారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

**నగదు కోసమే హత్య ?..**

నగదు కోసమే నిందితులు లారీ డ్రైవర్ మిరాజ్ హుస్సేన్ ను నిందితులు హత్య చేసినట్లు గాజువాక పోలీసులు నిర్ధారించారు. చనిపోయిన డ్రైవర్ సెల్ దొరకక పోవడం తో ఆ నెంబర్ కాల్ డేటా పెట్టి పోలీసులు విచారణ చేపట్టారు.

దీనితో చతిస్గడ్ టవర్ లోకేషన్ రావడంతో అక్కడకు ఒక టీం వెళ్లి విచారణ చేశారు. ఇద్దరు వ్యక్తుల ను అదుపులోకి తీసుకొని విచారణ చేసిన పోలీసులు అసలు విషయం తెలిసింది. ఇద్దరు నిందితులు ఒడిశా లో 500రూపాయల కోసం మర్డర్ చేసి మళ్ళీ వైజాగ్ లో లారీ డ్రైవర్ ను చంపి అతని వద్ద రూ.7000 ల నగదు అలాగే సెల్ ఫోన్ దొంగలించిన్నట్లు కనుగున్నారు. డ్రైవర్ ను రాడ్ తో కొట్టి చంపినట్లు పోలీసుల విచారణలో నిర్దారణ అయినట్లు తెలుస్తోంది.

# పోలీసు క్రైం రివ్యూ లో అధికారుల కు సీపీ దిశ నిర్దేశం..!

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి - నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి





(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

నగరంలో పోలీస్ స్టేషన్లలో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును ఆయన పరిశీలించారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్ డి పి ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్ డి పి ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు. సిపి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. విజిటర్స్ మానిటరింగ్ సిస్టం ను పూర్తిగా లా హ్యాండ్ ఆర్డర్ , క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు అలాగే ఆయన కేసుల పైన ఆరా తీశారు. లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-2( లా అండ్ ఆర్డర్) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు స్ఫూర్తిగా నిలుస్తున్న సిపి

- ●పోలీసు అధికారులకు రివార్డులు
- ●ప్రతిభ చూపిన వారికి ప్రశంసలు
- ●పోలీసుల సంక్షేమం కోసం కృషి
- ●నిజాయితీ గా పని చేస్తే నేను మీకు ఎల్లప్పుడూ తోడు గా ఉంటాను.. సీపీ



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)
పోలీసు సిబ్బందికి, పోలీసు ఉన్నతాధికారులకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అటు విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ మరోపక్క నేరాల నియంత్రణలో అహర్నిశలు శ్రమిస్తూ, ఇంకోపక్క మానవత్వంతో స్పందించి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సహా పోలీసు అధికారులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా పోలీసుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యుల మంచి కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరికీ ఆప్తుడిగా మారారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూనే మరోపక్క విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తూ వస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 69 మంది, హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా సిపి ప్రోత్సహించారు. క్రైమ్ మీటింగ్ లో నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో వారికి రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం కూడా జరిగింది. సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించిన సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ, ఉన్నతాధికారుల సమక్షంలో 69 మందికి ఈ రివార్డులను అందజేశారు.





## ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ క్రికెట్ జట్ల క్రీడా కారులకు అభినందన



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయ ఎం సెంటనరీ క్రికెట్ ఆడేందుకు ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ సిబ్, కాలేజ్ ఆఫ్ లా, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్. కాలేజ్ ఆఫ్ ఫార్మా తదితర క్రికెట్ జట్లు క్రీ డాకారులను ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి, ఇంటర్నేషనల్ హాస్ట్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్. ఎం. యుగం దర్, ఏయూ చీఫ్ సెక్యూరిటీ డీన్ ఆచార్య సిహెచ్ ఆషా ఇమ్మానియల్ రాజ్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు తదిత రులు ఉన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు వెల్లంకి విద్యార్థులు




**ఆనందపురం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 24న నిర్వహించిన హ్యాండ్‌బాల్ జిల్లా స్థాయి ఎంపికల్లో వెల్లంకి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ చూపారు. అండర్–17 బాల, బాలికల విభాగాలలో ఈ పాఠశాల విద్యార్థులు ఏ. సత్యనారాయణ, టి. కుసుమ, టి .పూజిత, పి. ధనలక్ష్మి, జి. శిరీషలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా, జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు టి. కుసుమ, జి. లాస్య ప్రియా విద్యార్థినీలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమేష్ కుమార్, శారీరక విద్యా ఉపాధ్యాయురాలు తొనంగి సరిత, మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- గూగుల్ సెంటర్ రావడం అభినందనీయం**

**- విశాఖజిల్లా బీసీ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు మండెం సుభాష్ చంబ్రోస్**




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రం ఆర్థిక మూలాలు బలోపేతం చేస్తూ విశాఖపట్నంకు కూటమి ప్రభుత్వం ద్వా రా గూగుల్ లాంటి అంతర్జాతీయ సంస్థలు రావడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విశాఖ కల బీసీ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు మండెం సుభాష్ చంద్రబోష్ అభినందనలు తెలిపారు. శనివా రం ఆంధ్రాయూనివర్శిటీ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక సాంకేతిక రంగాలలో మన భారతదేశాన్ని ఉన్నత స్థానం లో చేర్చడం కోసం కూటమి ప్రభుత్వం విశాఖ నగరంలో గూగుల్ సంస్థ ఏర్పాటు చేయడం నిరుద్యో గులుకు ఎంతో మేలు చేకూరుతుందని, అలాగే ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. గూగుల్ లాంటి అంతర్జాతీయ సంస్థలను తేవడం ద్వారా ఐటీ హబ్ ను స్థిర పరిచిందని, ఈ మహా కార్యానికి కారకులైన దేశ ప్రధాని మంత్రి నేరేంద్రమోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్, నగర శాసన సభ్యులు బీసీ వెల్ఫేర్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు కలిగిన నారా చంద్రబాబునాయుడు లాంటి నాయకులు ఆంధ్రప్రదేశ్ కి ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టంని విశాఖ జిల్లా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యకులు పల్లా రమేష్ యాదవ్. మత్స్యకార సంఘం నాయకులు పొలిరాజు, అరిసెల్లి అమ్మోరు, ఆంధ్రాయూనివర్శిటి ఎంప్లాయిస్ నాయకుడు కొన పోలారావు, నగరాలకు కుల సంఘ నాయకుడు బంగారి ఎస్ రవి. నాగన వంశం కుల సంఘ నాయకుడు ముద్దుగారి ప్రసాద్, తూర్పుకాపు నాయకుడు కొలా కార్తీక్ నాయుడు 3. కొప్పల వెలమ నాయకుడు గుడివాడ జనార్దన్ రావు, గవర సంఘం నాయకుడు వేగి జగదీశ్వర రావు, దళిత సంగం నాయకులు నీలాపు వెంకట్రావు. ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ముడసర్లోవ లోవ పార్కులో నాగులచవితి పూజలు

**– ధర్మకర్త నాగరాజు కుటుంబ సభ్యులు**



**ఆరిలోవ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో గల ముడసర్లోవ లో వ పార్కులో నాగులచవితి సందర్భంగా సంజయ్ గాంధీ కాలనీ, శ్రీ పోలమాంబ ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి పూర్వీకులు ఆచరించిన , ఆచారాలు , సంప్రదాయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. కుటుంబ సమేతంగా జరుపుకునే విశిష్టమైన పండుగ నాగులచవితి అని కొనియాడారు. ఈ సందర్భంగా పార్క్ అంతా ఆటపాటలతో సందడిగా మారింది. ఆనవాయితీగా మారిన ఈ పార్కులో పుట్టలు ఉండడంతో దూర భారం నుంచి వచ్చి ఇక్కడే పాలు పోసి నాగేంద్ర పూజలు చేస్తున్నామని భక్తులు తెలిపారు. ఈ పార్కును ప్రభుత్వం అభివృద్ధి చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు.

## సొంత నిధులతో రోడ్ల గుంతలు పూడ్చిన ఏఎంసీ డైరెక్టర్ వి నందిని, టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్ఏఎన్ మూర్తి

**పద్మనాభం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో సింహాచలం నుండి విజయనగరం వెళ్లే ప్రధాన రహదారి గత కొన్ని ఏళ్లగా గుంతలమయం ఏర్పడడంతో ఆ గుంతలు రాను రాను మరిపింత పెద్ద గుంతలుగా ఏర్పడి నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పత్రికల్లో కథనాలు వస్తున్న అధికారులు ఏమాత్రం చలనం లేకపోవడంతో వాహన చోదకులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ తమ ప్రయాణాన్ని సాగిస్తున్నారు. రోగులు గర్భిణీ స్త్రీలు ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే మరింత నరకం అనుభవించాల్సిందే, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటీవల ఓ టీడీపీ పంచాయతీ అధ్యక్షుడికి తునివలస దాటిన తర్వాత చిన్నాపురం కార్నర్ వద్ద ప్రమాదం జరిగి కాలు దెబ్బతింది ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. ప్రతిరోజు అధికారులు, ప్రజాప్రతినిధులు,పాలకులు, ఈ రహదారి గుండా వస్తు పోతూ ఉన్న ఎవరూ కూడా పట్టించుకోని పరిస్థితి. సామాన్య ప్రజానీకం ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తోచని పరిస్థితి. తుని వలస గ్రామానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్ వి నందిని, టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్ఏఎన్ మూర్తి తునివలస గ్రామ పరిధిలో ఏర్పడిన గుంతలను చూసి చలించిపోయి తమ స్వంత నిధులతో ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను శనివారం పుడ్చడం జరిగింది. పెద్ద మనసు చాటుకున్న వీరికి వాహన చోదకులు ప్రయాణికులు స్థానిక గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. మిగిలిన వారికి వీరు ఆదర్శంగా నిలుస్తారని స్థానిక గ్రామస్తులు అన్నారు. మిగిలిన గ్రామాల గుండా ప్రయాణించే ఈ ప్రధాన రహదారి అయినా అధికారులు పట్టించుకున్నట్లయితే మా ప్రయాణ కష్టాలు తీరినట్లేనని ప్రయాణికులు వాహన చోదకులు తమ బాధను తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వాలు మారుతున్న అధికారులు మారుతున్న సింహాచలం నుండి విజయనగరం కు వెళ్లే ప్రధాన రహదారి





పూర్తిగా గుంతలమయం అవ్వడంతో ప్రయాణికులు ఇబ్బందులను గుర్తుచేసుకొని అధికారులు గుంతలను పూడిస్తారని వారు వేడుకుంటున్నారు.




# తుఫాన్ ప్రభావంతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ముందస్తు జాగ్రత్తల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**- నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య**



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మంతా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగరపాలక సంస్థ తరపున తీసుకోవలసిన జాగ్రత్తలపై సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 26 నుండి 29 వతేదీ వరకు మంతా తుఫాన్ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని చెప్పారు. 28 అర్ధరాత్రి గాని, 29 తెల్లవారుజామున గాని రాష్ట్రంలో తీరం దాటి అవకాశం ఉందని అన్నారు. కాకినాడ నుండి విశాఖపట్నం వరకు ఉన్న ప్రాంతంలో ఎక్కడైనా మంతా తుఫాన్ తీరం దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసిందన్నారు. అందువల్ల ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసామన్నారు. తుఫాను కారణంగా ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే కాల్ సెంటర్ నెంబర్ 98499 06486 కు ఫోన్ చేయాలన్నారు. ఈ సంవత్సరంలో వచ్చే అన్ని తుఫానుల్లో బలమైన తుఫాను ఇదే కావడం అన్నది గమనించాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను వల్ల ఇబ్బందికి గురైతే తక్షణం దగ్గరలో ఉన్న పాఠశాలలు, కాలేజీల ప్రాంతాలకు పునరావాసం కోసం చేరుకోవాలన్నారు. సహాయక చర్యలు అందించేందుకు, ఇతర అత్యవసర సేవలు అందించే నిమిత్తం సిబ్బందికి సెలవులను రద్దు చేసినట్లు చెప్పారు. తుఫాను వల్ల తలెత్తే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా జెసిబిలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, గడ్డర్లు,కట్టర్లు, పారిశుధ్య సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో చెట్లు వద్ద గాని శిథిల భవనాలు వద్ద గాని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, పోల్స్ ను తాకరాదని ఆయా ప్రాంతాల్లో ఉండరాదని నల్లనయ్య విజ్ఞప్తి చేశారు.

# గొలుసు కనబడితే.. తాటతీస్తాం

**- గొలుసు దుకాణ నిర్వాహకులపై కేసుల నమోదు**



**భోగాపురం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో గొలుసు దుకాణాల నిర్వహకులపై బైండోవర్ కేసులను శుక్రవారం నమోదు చేశారు. భోగాపురం మండలంలో 16 గొలుసు దుకాణ నిర్వాహకులను తాసిల్దార్ కార్యాలయంలో హాజరు పరిచి ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ హెచ్చరించారు. తాసిల్దార్ రమణమ్మ సమక్షంలో సెక్షన్ 129ప్రకారం వారిపై బైండోవర్ కేసులను నమోదు చేశారు. వీరిలో ఎవరైనా పట్టుబడినట్లయితే వారికి లక్ష రూపాయలు జరిమానా విధిస్తామని సీఐ హెచ్చరించారు. లేనిపక్షంలో జైలు శిక్ష ఖరారు చేయడం జరుగుతుందని తెలియజేసారు.

# ఉపాధి లో ఇప్పటి వరకూ ఓ లెక్క, ఇకపై మరో లెక్క

**- ఈ కేవైసి తో ఉపాధి కూలీకి ఊతం**

**- పారదర్శకతకు ప్రాధాన్యం.! అక్రమాలకు అడ్డు కట్ట.!**

**- ఈకేవైసీ చేయకుంటే ఉపాధి పని ఉండదు**

**మెరకముడిదాం, అక్టోబరు 25, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో పేదలకు స్థానికంగా ఉపాధి కల్పించి వలసలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని, 2006లో యూ పీ ఏ గవర్నమెంటు" ఉపాధి హామీ ఈ పథకము" ను తీసుకు వచ్చింది. అయితే ఈ పనులు లో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సోషల్ ఆడిట్ లో తరచూ పిర్యాదులు రావడంతో, అక్రమాలను అరికట్టే భాగంగా ఈ కేవైసీని "ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్" అనగా డిజిటల్ పద్ధతిని ఉపయోగించి కస్టమర్ ను గుర్తించడం విధానాన్ని తీసుకువచ్చింది. ఇది ఉపయోగించి" ఫేషియల్ రికగ్నైజడ్ అటెండెన్స్" ద్వారా పనిలోకి వచ్చిన కూలీలకు మాత్రమే హాజరు




వేసి, నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అధికారులు భావిస్తున్నారు. నైపుణ్యము లేని వయోజనుల కు పని కల్పించాలన్న లక్ష్యంతో 2005 లో చట్టం చేయబడి 2006 లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హామీ పథకం" పేరుతో వచ్చిన ఈ చట్టం వలన ఏడాది పొడవునా కూలీలకు పని కల్పించడం ఈ పథక ముఖ్య ఉద్దేశం. ఈ పథకం వలన వచ్చిన 100 శాతం నిధుల్లో 60 శాతం నిధులతో అమలు జరుగుతున్న మట్టి పనితో ఒక కుటుంబానికి సగటున ఏడాదికి 25 వేల రూపాయలు ఆదాయ వనరులు సమకూరుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకం కింద మెరకముడిదాం మండలంలో 15742 జాబ్ కార్డులు ఉండగా 29927 వేతనదారులు ఉన్నారు. ఈ పథకంలో పారదర్శకత కోసం ఎన్ని మార్పులు ను తీసుకువచ్చిన ఎక్కడో ఒకచోట, అవినీతికి ఆస్కారం ఉండడం, ఒకరు బదులు మరొకరు పనికి వెళ్లడం, దొంగ మస్తర్ల వంటివి చోటుకుంటున్న తరుణంలో, ఏడాదికి ఒక సారి జరిగే సోషల్ ఆడిట్ లో ఆ తప్పులు వెలుగు చూస్తున్నాయి. ఆడిట్ లో కనుక రికవరీలు ఎక్కువగా ఉంటే ఒక్కొక్క చోట అది ఉద్యోగులు భద్రతకు ముప్పుగా పరిణమించే పరిస్థితి ఏర్పడి సస్పెన్షన్ లు వరకూ వెళుతున్నాయి. నిజానికి చెప్పాలంటే డబ్బులు వేతన దారులు ఖాతాల్లోకి వెళుతున్నాయి. ఆ పనిష్మెంట్ అధికారులు మీదకు రావడం అధికారులు మనో వేదనకు గురవుతున్నారు. అధికారులకు సంబంధం లేక పోయినా, సోషల్



ఆడిట్ లో అభియోగాలును, అభ్యంతరాలును ఉద్యోగులపైనే మోపుతున్నారు. ఈ నేరానికి సంబంధం లేని అధికారులు అకారణంగా బలవుతున్నారు. తాము ఏ విధమైన తప్పుచేయక పోయినా ముఖ్యంగా ఆ శాఖను పర్యవేక్షించే క్షేత్ర సహాయకులుపైనా, టెక్నికల్ అసిస్టెంట్లు పైనా, ఆ పై స్థాయి ఉషోగుల పైనా పడుతోంది. అందువలన ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ అనగా "కస్టమర్ గుర్తింపును ధృవీకరించడానికి ఉపయోగించే డిజిటల్ ప్రక్రియ"ను తీసుకువచ్చిందని అధికార వర్గాలు నుంచి వస్తున్న సమాచారం. ముఖ్యంగా కొన్నిచోట్ల ఒకరికి బదులు మరొకరు హాజరును , దొంగ మస్తర్ల అరికట్టే పనిలో, ఈ పథకం ద్వారా ఉపాధి పొందగోరే కూలీలకు "ఫేసియల్ రికగ్నైజ్ అటెండెన్స్ యాప్" ను తీసుకువచ్చింది. గతంలో గ్రూప్ ఫోటో తీసి అప్లోడ్ చేసే విధానానికి స్వస్తి చెప్పి, ఇప్పుడు ఒక్కో కూలీకి డిజిటల్ ఫోటో తీసి అప్లోడ్ చేస్తారు. దీంతో పనులు పారదర్శకంగా జరుగుతాయని ప్రభుత్వం ఆలోచన.

**- మండలంలో 23000 మందికి ఈకేవైసి పూర్తి**

మండలంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు గ్రామాల్లో ఈ కేవైసీ నమోద కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ కేవైసీ నమోదు చేసుకోని వారికి 2026 ఏప్రిల్ 1నుంచి చేపట్టబోవు పనులకు కూలీలకు వేతనం ఉండదు అని అధికారులు నుండి హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో కూలీలకు చిత్రాలను క్షేత్ర సహాయకులు తీసి నిరంతరం ఎన్ ఎం ఎం ఎస్ "నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్" యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు. మండలంలోని 29297 మంది కూలీలు ఉండగా అందులో ఇప్పటి వరకు 23000 మందికి ఈకేవైసి చేసినట్లు తెలుస్తోంది. కూలీల్లో హాజరు పారదర్శకంగా ఉండేందుకు, అక్రమాలకు చెక్ పెట్టాలని తీసుకు వచ్చిన ఈ ఈ కేవైసీ విధానం ఎంతవరకూ సత్ఫలితాలను ఇస్తుందన్నది వేచిచూడాలి.

# ప్రజల కోసం కోసం రూ.66.36 కోట్లతో తాగునీటి పథకం



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా 66.36 కోట్ల రూపాయలతో అమృత 2 పథకాన్ని అమలు చేసేందుకు అన్ని చర్యలను చేపడుతున్నామని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఎం. ప్రభాకర్ రావు స్పష్టం చేశారు. ముషిడిపల్లి,మధుపాడ వాటర్ వర్క్స్ వద్దకు చేరుకున్న ఆయన అమృత్ 2 ప్రతిపాదిత అంశాలను సమీక్షించారు. అలాగే విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న నీటి సరఫరా ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో చేపట్టిన పథకాల అమలు తీరును పరిశీలించారు. ప్రస్తుతం 66.36 కోట్ల రూపాయలతో అమృత్ 2 పథకం కింద నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతిపాదిత అంశాలకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని అన్నారు. అయితే సాంకేతిక ఆమోదం లభించాల్సి ఉందని చెప్పారు. అన్ని ప్రక్రియలు పూర్తిచేసి ప్రజలకు అవసరమైన తాగునీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే 10 ఎం.ఎల్.డి. జలాల అభివృద్ధి విధానాన్ని పరిశీలించామన్నారు. 600 ఎంఎం గ్రావిటీ మెయిన్ లైన్ మార్పు, ఇతర పనులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఎం.ప్రభాకరరావు,సూపరింటెండెంట్ ఇంజనీర్ పి. కామేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి, కార్పొరేషన్ ఈఈ ప్రసాద్, డిఈలు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి4 సర్వేలో గుర్తించిన వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**- రాజాం జీఎంఆర్ లో 45 రోజుల శిక్షణ**

**- నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య**



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో పి4 సర్వే ద్వారా గుర్తించిన బంగారు కుటుంబాలలో చదువుకున్న వారికి జిఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. నగరంలో పురుష అభ్యర్థులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇస్తామని చెప్పారు. రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్, కంప్యూటర్ టేలీ, డిటిపి, అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, హౌస్ వైరింగ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ, కార్ డ్రైవింగ్, సెల్ ఫోన్ న్ మరమ్మతులు, టైలరింగ్ వంటి వాటిలో 45 రోజులు పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. 45 రోజుల పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తారని చెప్పారు. అలాగే నగరంలో ఉన్న మహిళ అభ్యర్థులకు రాజాంలో నిర్వహించనున్న శిక్షణ శిబిరంలో వివిధ అంశాలలో శిక్షణ ఇస్తామని చెప్పారు. టైలరింగ్, కంప్యూటర్ టేలీ, డిటిపి, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, హోమ్ నర్సింగ్, మగ్గం వర్క్స్, కస్టమైజెడ్ జూవెలరీ వంటి అంశాలలో శిక్షణ ఉంటుందని చెప్పారు. వీరికి కూడా 45 రోజులు పాటు రాజాంలో వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆయా సచివాలయాల వద్దకు వెళ్లి వివరాలను నమోదు చేసుకోవాలని నల్లనయ్య విజ్ఞప్తి చేశారు.

# 28న నింటప ర్యాలీ విజయవంతం చేయండి

## – డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో శనివారం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 28వ తేదీన నరసన్నపేట పట్టణంలో నిర్వహించనున్న ర్యాలీ పోస్టర్ ను నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ పేదవారి కోసం వైఎస్ జగన్ మోహన రెడ్డి 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుడితే వాటిని ప్రైవేటీకరణ చేసి కూటమి ప్రభుత్వం సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో పేదల కోసం ఆలోచన చేసిన సందర్భం ఒక్కటి కూడా లేదని గుర్తు చేశారు. తన తాబేదారులకు మెడికల్ కాలేజీలు అప్పగించి జెబులు నింపుకోవాలనే ఆలోచన పక్కన పెట్టాలని హితువు పలికారు. కోటి సంతకాల సేకరణ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ఒక పెద్ద ఉద్యమం ల కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టమని పేర్కొన్నారు, ప్రైవేటీకరణ ఆగే వరకు పోరాడుతామని తెలిపారు. చంద్రబాబు వైఫల్యాన్ని అందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీలో నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీలు ,జెడ్పీటీసీలు , రాష్ట్ర,జిల్లా , నియోజకవర్గ మండలాల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణకే శక్తియాప్

## – శక్తి టీం ఇంచార్జ్ అరుణకుమారి




**శ్రీకాకుళం, అక్టోబర్ 25, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్ ప్రాంగణంలో శనివారం శక్తియాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి టీం ఇన్చార్జ్ అరుణ కుమారి ఆధ్వర్యంలో వైద్య విద్యార్థినులకు శక్తి యాప్ ఉపయోగాలను వివరించారు. వారిచే సెల్ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు. యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరును వివరించారు. ప్రతి మహిళ తమ చరవాణిలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని, ఆపద సమయంలో శక్తి యాప్ ఆదుకుంటుందని, తక్షణ అవసర సమయాన్ని దగ్గరలోని పోలీసులకు తెలియజేసి రక్షణ కవచం వలే కాపాడుతుందని, మహిళా రక్షణకు ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో శక్తి యాప్ రూపొందించిందని ఏ ఎస్ ఐ అరుణ కుమారి వివరించారు. మహిళా బాలికా సంరక్షణ చట్టాలు, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు.

# రిజర్వ్ సైట్ వివాదం తేలేనా !



నరసన్నపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని గాంధీనగర్ 4 వీధి రిజర్వ్ సైట్ వివాదం అధికారుల నిర్లక్ష్యంతో రోజురోజుకీ జటిలమవుతుందని, ఉన్నత అధికారుల ఆదేశాలను సైతం గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు పాటించడం లేదని వీధివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను, గతంలో గ్రామపంచాయతీ చేసిన తీర్మానాలను పక్కనపెట్టి అధికారులు ఆక్రమణదారులకు సహకరిస్తున్నారని, పలుమార్లు పరిశీలించి మార్కింగ్ చేసి, తూతూ మంత్రపు చర్యలతో సమస్యను పరిష్కరించకుండా ఆక్రమణదారులకే వత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న తీరుపై మరో మారు జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఫిర్యాదు చేసేందుకు వీధివాసులు సన్నద్ధమవుతున్నారు. సమస్య పరిష్కారంలో అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి రిజర్వ్ సైట్ స్థలాన్ని ఉమ్మడి అవసరాలకు కేటాయించాలని, లేనియెడల స్థానిక నాయకుల సహకారంతో ఉపముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అధికారులు స్పందన కోసం ఎదురు చూసి విసుగు చెందామని, ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు స్పందన కరువైందని స్థానికులు తెలియజేశారు.

# నాగులచవితి వేడుకల్లో

## :ఎమ్మెల్యే బగ్గు కుటుంబం



**నరసన్నపేట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, మబగాం గ్రామంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను కుటుంబ సభ్యులతో కలిసి పుట్టల పాలు పోసి నాగదేవతను ప్రార్ధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ నాగేంద్రుడు ఆశీస్సులతో భారతదేశ ప్రజలందరికీ ,రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని పాడిపంటల మంచిగా పండేందుకు నాగేంద్ర ఆశీస్సులు ప్రజలందరికీ అందించాలని ప్రార్ధించారు . అలాగే పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.




# 'మొంథా' తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

## – ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**శ్రీకాకుళం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** 'మొంథా' తుపాను ముప్పు నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. ఈ తుపాను జిల్లాపై అక్టోబర్ 28 మరియు 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపవచ్చని వాతావరణ కేంద్రం హెచ్చరించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆయన జిల్లాలోని ఆయా శాఖల ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తీవ్ర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తక్షణమే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా, ప్రతీ మండల కేంద్రంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, కలెక్టరేట్‌లో 08942–240557 నంబరుతో కంట్రోల్ రూమ్ సిద్ధంగా ఉందని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నియోజకవర్గాల, మండలాల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు వరదల పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో లైన్ డిపార్ట్‌మెంట్‌లు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర విధుల్లో ఉన్న అధికారుల సెలవులను రద్దు చేస్తున్నామని కలెక్టర్ ప్రకటించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు నదులు, చెరువులు, సాగు నీటి కాలువల వద్దకు వెళ్లకుండా చూడాలని, అవసరమైతే ఆ ప్రాంతాలలో గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా, మట్టి గోడలతో ఉన్న ఇళ్లను, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను వెంటనే గుర్తించి, అందులో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూసేందుకు, బ్యాకప్ ఏర్పాట్లు (జనరేటర్లు, డీజిల్, నీటి నిల్వలు) సంసిద్ధంగా ఉంచాలని చెప్పారు. తుపానును ఎదుర్కొనేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.

# తాడేపల్లి ప్యాలెస్ లోనే కల్తీ మద్యం ఫార్ములా

## – కూటమి అభివృద్ధిని చూడలేక ..జగన్ అండ్ కో తప్పటడుగులు

## – వైసిపిని ప్రజలే భూస్థాపితం చేస్తారు.

## : నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో ఆరితేరారని, తాడేపల్లి ప్యాలెస్ లోనే కల్తీ మద్యం ఫార్ములా నడిపించారని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీలో పత్రికా సమావేశములో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు, కూటమి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని, గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేశారని, అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్య కుంభకోణంతో, కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారన్నారు. సెప్టెంబర్ 24న ఆఫ్రికాకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధనరావును 23వ తేదీన జోగి రమేష్ ను ఇంటికి ఇంటికి పిలిపించుకుని, నకిలీ మద్యానికి పక్కా ప్రణాళికలు రచించారన్నారు. జోగి రమేష్ అనుచరుడు సురేష్ మొలకల చెరువు కల్తీ మద్యం తయారి కేంద్రం ఆచూకి ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి, కుట్రను కూటమి ప్రభుత్వంపై ఆపాదించేందుకు ప్రయత్నించారన్నారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని జే బ్రాండ్లు మాత్రమే తయారు చేసి, రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కోల్పోయారని, 30లక్షల మంది అనారోగ్యపాలైయ్యారని గుర్తుచేశారు . గత ఐదేళ్లు సరఫరా చేసి జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశాయని, ముడుపుల సొమ్ముతో మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ వంటి దేశాల్లో వ్యాపారాలు, భూములు కొనుగోలు చేసినట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో బయటపడిన వైసీపీ నేతల బండారం బయటపడిందన్నారు. మద్యం కుంభకోణంలో డీకార్ట్ లాజిస్టిక్స్ ఖాతా నుంచి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి (ఎండీగా పెద్ది రెడ్డి స్వర్ణలత–మిథున్ రెడ్డి తల్లి) రూ.5కోట్లు జమైనట్లు సిట్ తెల్చిందని, ఆఫ్రికా దేశాల్లో కల్తీ వ్యాపారాల అనుభవంతో జగన్ పాలనలో విషపూరిత మద్యంతో రాష్ట్రంలో అవినీతికి పాల్పడ్డారన్నారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలోని కామెరూన్ లో రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో కల్తీ మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా..కల్తీ మద్యం జరిగిందని అక్కడ స్వయంగా అక్కడ మంత్రి ఆ కంపెనీని సీజ్ చేసిన మాట వాస్తవం కాదా అని హెద్దేవచేసారు. టాంజానియా, ఐవరీకోస్ట్, ఘనా, జాంబియా, మొజాంబిక్ దేశాల్లో మీ సన్నిహితులు మద్యం వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా అని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నారని.

# బ్లింకిట్ బ్యాగ్‌లో గంజాయి రవాణా! ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

మధురవాడ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్‌కు విశ్వసనీయ సమాచారం అందడంతో పీఎంపాలెం పోలీసులు శనివారం కొమ్మాది ప్రాంతంలో దాడి నిర్వహించారు. ఈ దాడులు పీఎంపాలెం సీఐ జి. బాలకృష్ణ ఆదేశాలతో నిర్వహించారు. ఈ దాడులు పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కు చెందిన ఉమెన్ ఎస్ ఐ ఎన్. సునీత తన సిబ్బంది తో కలిసి నిర్వహించారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు బ్లింకిట్ డెలివరీ బ్యాగ్‌లో గంజాయి తీసుకెళ్తూ ఉన్నట్లు గుర్తించారు. వారు తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిని ఎస్ ఐ సునీత మరియు సిబ్బంది వెంబడించి వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరిని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ ప్రారంభించారు. ఈ విచారణలో వారిని నల్లబిల్లి గణేష్ (32 సంవ.) మరియు హెరో సంజయ్‌కుమార్ (29 సంవ.) గా గుర్తించారు. వారి వద్ద నుండి మొత్తం 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. భాస్కరరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం సీఐ బాలకృష్ణ పలు సూచనలు చేసారు. ఇలాంటి




నార్కోటిక్ (డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ (గంజాయి) అక్రమ రవాణా, నిల్వ, విక్రయం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాన్య ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ (ఫోన్: 9440796060) కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# సి ఐ ఐ భాగస్వామ్య సదస్సుకు సన్నాహాలు

**-నగర సుందరీకరణ, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ వేదికగా జరుగనున్న అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు కు తక్కువ కాలం ఉన్నందున సంబంధిత నగర సుందరీకరణ , సంబంధిత అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జోన్ 3, 4, 5, 8 లోని తెలుగుతల్లి ఫ్లై ఓవర్, తాటిచెట్లపాలెం, ఊర్వశి జంక్షన్, ఎన్ఏడి ఫ్లై ఓవర్, ఎయిర్పోర్ట్ వరకు, ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లో సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు ప్రధాన వేదిక ప్రాంతం, అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు కొరకు చేపడుతున్న అభివృద్ధి, నగర సుందరీకరణ పనులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అర్బన్ కార్పొరేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ నెలలో విశాఖ వేదికగా జరుగనున్న అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సుకు కాలం తక్కువగా ఉన్నందున నగర సుందరీకరణతో పాటు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి తెలుగు తల్లి ఫ్లై ఓవర్ కింద చేపడుతున్న సుందరీకరణ పనులతో పాటు రైల్వే న్యూ కాలనీ రోడ్డు ,తాటిచెట్లపాలెం, ఊర్వశి , ఎన్.ఎ.డి ఫ్లైఓవర్, ఎయిర్పోర్ట్ హైవే వరకు చేపడుతున్న రోడ్ డివైడర్స్, సెంటర్ మీడియన్, ఐలాండ్స్ , ఫుట్ పాతులు,



రోడ్డు మరమ్మతులు, లైటింగ్,పెయింటింగ్ పనుల నాణ్యతను పరిశీలించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే సెంటర్ మీడియన్ లలో మొక్కలను యూనిఫామ్ గా ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని, పెద్ద చెట్లు యొక్క బ్రాంచెస్ కటింగ్ చేయడంతో పాటు సెంటర్ మీడియన్ లలో పాడుబడిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని ఆదేశించారు. అనంతరం అంతర్జాతీయ వేదిక జరిగే ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ హెలిప్యాడ్ ను పరిశీలించి అక్కడ చేపడుతున్న పెయింటింగ్, సుందరీకరణ పనులను పరిశీలించి పనులలో నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించి త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశించారు. పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీరు తారా ప్రసన్న, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సహాయక చర్యలకు జీవీఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం రాబోయే కొన్ని రోజుల్లో విశాఖపట్నం తీరప్రాంతాలను తాకే అవకాశం ఉన్నందున, నగరంలో భారీ వర్షాలు పొంచి ఉన్నకారణంగా నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సహాయక చర్యలు దిశగా జీవీఎంసీలో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. భారీ వర్షాలు పొంచి ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం 24 గంటల కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి మూడు షిఫ్టులలో 25వ తేదీ నుండి అక్టోబర్ 30వ తేదీ వరకు సహాయక చర్యలకు ఉద్యోగులకు ఉత్తర్వులు జారీ చేసి అందుబాటులో ఉంచామన్నారు. అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను, సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. కావున విశాఖ నగరంలో గల కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం, గాలివాన సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు, ప్రకటనల బోర్డులు క్రింద, శిథిలావస్థలోనున్న పాత భవనాలలో ప్రజలు ఉండరాదన్నారు. వర్షాలు సమయంలో ఎటువంటి ప్రమాదాలు నగర పరిధిలో జరిగినట్లయితే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0891-2507225 లేదా జీవీఎంసీ సిటీ ఆపరేషన్ సెంటర్ టోల్ ఫ్రీ 1800-425-0009 నంబర్ కు సమాచారం అందించాలన్నారు. అత్యవసర సేవలకు సంబంధించి జీవీఎంసీ కంట్రోల్ రూమ్ 24 గంటలూ సిద్ధంగా ఉంటుందన్నారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు కాలువలలో వ్యర్ధాలు పార వేయకుండా వర్షపు నీరు సునాయాసంగా పారేలా చూసుకోవాలన్నారు. అనధికారిక ప్రకటనలు, సామాజిక మాధ్యమాలలో వచ్చే తప్పుడు సమాచారం నమ్మకుండా అధికారిక ప్రకటనలనే విశ్వసించాలన్నారు. "పౌరుల భద్రతే ప్రాధాన్యంగా వర్షాలు తీవ్రతను బట్టి రక్షణ చర్యలను మరింత బలోపేతం చేస్తామని కమిషనర్ తెలిపారు.

# కనకమహాలక్ష్మి అమ్మవారికి తులసీదళార్చన

విశాఖపట్నం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి తులసీదళార్చన ను నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయాల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# వైసిపి ప్రజాఉద్యమం పోస్టర్ విడుదల

**- వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు**



ఆరిలోవ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: జీవీఎంసీ పదో వార్డులో గల వివేకానంద నగర్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.సి.పి ప్రజాఉద్యమం పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు మాట్లాడుతూ ఈ నెల 28 వ తేదీన ఉదయం 9 గంటలకు వార్డు నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరారు. తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి,జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి రామారావు, జిల్లా ప్రచారకమిటీ కార్యదర్శి కనకల కృష్ణ,వార్డు ప్రధాన కార్యదర్శులు కంట్రెడ్డి కన్నబాబు, బీటీ నాయుడు, ఓమ్మి శ్రీను,వార్డు ఉపాధ్యక్షులు కిలపర్తి గోవిందు,మహిళా అధ్యక్షురాలు ఇట్ల వరలక్ష్మి, యువజన అధ్యక్షులు కంటుబోతు తులసీరామ్, మున్సిపల్ విభాగం అధ్యక్షులు చింతా శ్రీను, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సులలోసేఫ్టీ కండిషన్స్ పరిశీలించిన ఆర్ టీ ఓ, ట్రాఫిక్ పోలీస్ అధికారులు




మధురవాడ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: పీఎంపాలెం క్రికెట్ స్టేడియం జంక్షన్ వద్ద ప్రైవేట్ బస్సు లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ ఇన్స్పెక్షన్ లో చెకింగ్ లో భాగంగా రవాణాశాఖ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ ఇన్స్పెక్షన్ లో ట్రావెలింగ్ లో సేఫ్టీ కండిషన్స్ పాటిస్తున్నది లేనిది, బస్సులకు ఫిట్నెస్ ఉన్నది క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్స్పెక్షన్ లో నాలుగు ప్రైవేట్ బస్సులలో నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ సీట్ లను స్లీపర్ సీట్ లుగా మార్చి ఉండటం మరియు సేఫ్టీ మేసర్స్ లేనట్లు గుర్తించారు. నాలుగు బస్సులను ఆర్ టీ ఓ అధికారులు మద్దిలపాలెం ఆర్టీసీ డిపోకి తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎం వి ఐ బి.రాజారావు, పీఎంపాలెం ట్రాఫిక్ సీఐ ఎన్.సాయి, ట్రాఫిక్ ఎస్ ఐ జి.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- తహశీల్దార్ కాకర ఆనందరావు**



పద్మనాభం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలం స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు ఈనెల 27,28,29 లలో వాతావరణ శాఖ వారు తెలియజేసినట్లు భారీ వర్షాలు మరియు వరదలు ఈదురుగాలులు సంభవించే అవకాశం ఉన్నందున మండలంలోని రైతులు, ప్రతి గ్రామస్తులు అందరూ తుఫాను దృశ్య జాగ్రత్త వహించి అప్రమత్తమై ఉండాలని తెలియజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. మండలంలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది, అధికారులు అందరూ అప్రమత్తమై ఎప్పటికప్పుడు గ్రామాల్లో తుఫాను దృశ్య జరిగే పరిస్థితులను తెలియజేయాలని, రైతులకు గ్రామస్తులకు జాగ్రత్తలు తెలియజేయాలని లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు జాగ్రత్త వహించాలని అన్నారు. రైతులు వ్యవసాయ శాఖ వారి సూచనలు సలహాలు మేరకు పొలానికి గంట్లు కొట్టడం లాంటివి చేయాలని తెలియజేశారు.




# కుటుంబ సమేతంగా నాగుల చవితి వేడుకలు జరుపుకున్న

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం పవిత్రమైన నాగుల చవితి పర్వదినాన్ని నర్సీపట్నంలో చింతకాయల పద్మావతి మరియు తనయుడు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేంద్ర స్వామి వారి ఆశీస్సులతో తెలుగువారందరి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని, సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో తెలుగు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేలా నాగేంద్ర స్వామి ఆశీస్సులు అందించాలని ప్రార్థిస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ కార్యాలయం, డివిజన్ మరియు మండల కేంద్రాలలో



కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సహాయం కొరకు కంట్రోల్ రూమ్ నకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ లు 08924 222888,.08924 225999, 08924 226599 మండల కార్యాలయ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు పాయకరావుపేట 08931 520529, నక్కపల్లి 08931 293541, ఎస్ రాయవరం 7670978797, ఎలమంచిలి 08931 293155, అచ్చుతాపురం 08924 247241, పరవాడ 08924 247433 కు ఫోన్ చేయాలని తెలిపారు.

# 27వ తేది పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో మంతా తుఫాన్ ఏర్పడిన కారణంగా వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో సోమవారం 27వ తేదీన నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా 27, 28 తేదీలలో అతి భారీ వర్షాలు, గాలులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, కావున ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలులో భాగంగా 27వ తేది సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించబడదని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# రైవాడ అభివృద్ధికి రూ.350 కోట్లతో ప్రతిపాదన

**– ఇరిగేషన్ ఎస్ ఈ అప్పలనాయుడు వెల్లడి**

దేవరాపల్లి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ : రైవాడ జలాశయాన్ని ఆధునికీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని జలవనరులశాఖ పర్యవేక్షణ ఇంజినీర్ (ఎస్ఈ) పి.అప్పలనాయుడు పేర్కొన్నారు. డ్యామ్ పునరుద్ధరణ, మెరుగుదల కార్యక్రమం (డ్రిప్) ద్వారా రూ.350 కోట్ల వ్యయంతో చేపట్టడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ పథకం ద్వారా పనులు చేపట్టాలా, ఇంకో పథకం ద్వారా జలాశయాన్ని ఆధునికీకరించాలనే దానిపై ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ప్రభుత్వం అంగీకారం తెలిపిన వెంటనే జలాశయ ఆధునికీకరణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. తుపాను పొంచి ఉన్న నేపథ్యంలో జలాశయాల పరిస్థితిని తెలుసుకోడానికి జలవనరుల శాఖ కార్యనిర్వా హక ఇంజినీరు ఎ.త్రినాథం తదితరులతో కలిసి ఆయన రైవాడ జలాశయాన్ని సందర్శించారు. సాగునీటి కాలువల ఆధునీకరణకు జైకా ద్వారా రూ.50 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. జిల్లాలో గ్రోయిన్లు అభివృద్ధితో పాటు వంద ఎకరాలకు పైగా



ఆయకట్టు, వేలాది ఎకరాలకు పైబడి విస్తీర్ణం కలిగిన చెరువుల అభివృద్ధి కోసం ఆర్ఆర్ఆర్ పథకం ద్వారా రూ.133 కోట్ల వ్యయంతో 88 పనులు చేపట్టడానికి ప్రభుత్వ అనుమతిని కోరినట్లు తెలిపారు. జలాశయ వివరాలను డీఈఈ జి. సత్యంనాయుడును అడిగి తెలుసుకున్నారు. కుడి, ఎడమ కాలువల ఇంటెక్ చాంబర్ల పరిస్థితిని పరిశీలిం చారు. రైవాడ కాలువల దుస్థితిని జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు ఎస్.ఈకి వివరించారు.

# పాటిపల్లి మోడల్ స్కూల్లో మధ్యాహ్నం భోజనంపై అగ్రహం



**మునగపాక, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లిఉన్న ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకి పెడుతున్న ఆహారం నాణ్యత లేకుండా పెట్టడం జరుగుతుంది అందువలన కొంతమంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు గతంలో కూడా చాలా అవకతవకలు జరగడం జరిగింది అందులో భాగంగా చాలాసార్లు ప్రిన్సిపాల్ కి కంప్లీట్ చేసిన స్పందించడం లేదంట ఈ హాస్టల్లో మళ్లీ అదే రిపీట్ అవుతుంది, గతంలో బియ్యం అక్రమదారులు తరలిస్తే వారిని పట్టుకున్న వారిపై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు, మండలంలో ఇద్దరు ఎంఈవోలు పనిచేస్తున్నారని, ఈ ఎంఈఓ లు స్కూళ్లను పర్యవేక్షించడంలోనూ, భోజనం సదుపాయాలు ఎలా ఉన్నాయని , పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపైశ్రద్ధ చూపడం లేదని, డ్యూటీ కి వచ్చామా వెళ్ళామా , మండలంలోఉన్న హైస్కూలను స్కూలను ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తే ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వహకులు జాగ్రత్తలు పడతారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు, లేదంటే సోమవారం జిల్లా కలెక్టర్కు, డీఈఓ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# మత్స్యకారులకు తుఫాన్ కారణంగా మరేన పోలీసులు హెచ్చరిక

**అచ్చుతాపురం, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలో పూడిమడక రాంబిల్లి మండల మత్స్యకారులకు మెరైన్ పోలీసు విన్నపం అచ్యుతపురం మండలం మరియు రాంబిల్లి మండలం లో ఉన్న అందరు బోట్ ఓనర్స్ మరియు మత్స్యకారుల కి విజ్ఞప్తి : రేపు అనగా 26-10-2025 నుండి



29-10-2025 వరకు మొంథా తుఫాను కారణంగా భారీ గాలుల తో వర్షాలు పడే అవకాశం వుంది కావున మత్స్యకారులు అందరు ఈ నాలుగు రోజులు వేటకి వెళ్ళకూడదు అని తెలియజేయడం జరిగింది తెలియజేయడం జరిగిందిమరియు మీ యొక్క బోట్స్, వలలు జాగ్రత్తగా భద్రపరుచుకోవలెను. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,మెరైన్ పూడిమడక పోలీసు, హెచ్చరించారు.

# రైవాడకు పోటెత్తిన పర్యాటకులు



**దేవరాపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని రైవాడ జలాశయం పర్యాటకులతో పోటెత్తింది. ఉత్తరాంధ్ర జిల్లాలోని ప్రాధాన్యత సంతరించుకున్న రైవాడ జలాశయం పండగల వేళల్లో సందర్శకులతో కళకళలాడుతుంది. విజయదశమి, నాగుల చవితి, సంక్రాంతి పండగల నేపథ్యాన్ని పురస్కరించుకొని ఈ జలాశయానికి పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. దీంతోపాటు ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో నిరంతరం రైవాడ జలాశయం సందర్శకులతో నిత్యం కళకళలాడుతుంది. జలాశయం వద్ద కనీస సౌకర్యాలు కురవడంతో సందర్శకులు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జలాశయ ప్రాజెక్టు కమిటీ స్పందించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

# ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల పై అభ్యంతరాలు తెలపండి

**: డి.ఆర్.ఓ., వై. సత్యన్నారాయణ రావు**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఓటరు జాబితా లో మార్పులు చేర్పుల పై అభ్యంతరాలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం వారు ఓటరు జాబితా ప్రక్రియ గురించి ప్రతి నెల రాజకీయ పార్టీల నేతలతో



సమావేశాన్ని ఏర్పాటు చెయ్యమని ఆదేశించిన సందర్భంగా శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసంతపు సమావేశన్ని డి అర్యో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ మావేశంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడు, ఉప తహసీల్దార్ షేక్ ముజీబ్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వేళ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా,మండల స్థాయి అధికారులకు సెలవులు రద్దు
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**పార్వతీపురం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రాబోయే 72 గంటలు అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తమై, తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా,మండల స్థాయి అధికారులకు, క్షేత్ర స్థాయి సిబ్బందికి జిల్లా కలెక్టర్ సెలవులను రద్దు చేసినట్లు జేసీ చెప్పారు. భారీ వర్షాల వేళ జిల్లా అధికారులకు విధులను కేటాయించడం జరిగిందని, ఆయా అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తుఫాన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలతతో కలిసి సమీక్షా సమావేశాన్ని శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో జేసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం, గాలులు వీచే అవకాశం ఉందని అన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గృహాల్లో ఎవరూ ఉండకుండా చూడాలని అన్నారు. అలాగే కట్టు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పశువులను కడగడం, చేపలు పట్టడం, ఇసుకను త్రవ్వడం వంటి పనులు చేపట్టరాదని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, నదీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలను దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు.ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని,




వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అవసరం మేరకు ముందుగా పునరావాస ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాల గుర్తింపుతో పాటు ఆహారపు ఏర్పాట్లలో తహశీల్దార్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. రోడ్లపై అడ్డుగా పడి ఉన్న చెట్లను సంఘటన జరిగిన గంటలోపే తొలగించాలన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం సీతంపేట మండలంలో ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులు శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల్లో ఉండరాదని, గర్భిణీ స్త్రీల భద్రత దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రెవిన్యూ, పంచాయతీ, విద్యుత్, తాగునీటి సరఫరా - పారిశుధ్యం, వైద్య ఆరోగ్యం తదితర శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కేంద్రం విడిచి వెళ్ళరాదని జేసీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, డీసీహెచ్ఎస్ జి. నాగభూషణరావు, డిఎంహెచ్ఓ డా.ఎస్.భాస్కరరావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ ఏ.విజయశాంతి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి దేహంతో హడ్డుబంగి పాఠశాల వద్ద ఆదివాసీలు ఆందోళన

- లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషి యా, కుటుంబంలో ఒకరికి ఉపాధి
- పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ హామీ
- సద్దు మనిగిన వివాదం



**సీతంపేట, పాలకొండ, అక్టోబర్25, మేజర్‌న్యూస్:** హడ్డుబంగి గిరిజన బాలికలలో విద్యార్థి మృతి దేహంతో ఆదివాసీలు ఆందోళనకు దిగారు.హడ్డుబంగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి మండంగి కవిత అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్ లో శుక్రవారం మృతి చెందింది. మృతి దేహాన్ని అంబులెన్స్ లో విశాఖ కేజిహెచ్ ఆసుపత్రి నుంచి నేరుగా తన స్వగ్రామమైన డొంబంగి వలస గ్రామానికి తరలించారు. విద్యార్థి మృతిని జీర్ణించుకోలేని గ్రామస్తులు కుటుంబ సభ్యులు శనివారం ఉదయం విద్యార్థి మృతదేహాన్ని హడ్డుబంగి ఆశ్రమ పాఠశాలకు తీసుకువచ్చి నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థిని మృతికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణమని నిరసిస్తూ ఆదివాసీలు మృతదేహంతో పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాఠశాలకు మృతదేహంతో చేరడంతో పరిస్థితి విషమించింది. ఈ విషయం తెలుసుకున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్. డిడి అన్నదొర పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థి మృతికి సంబంధించి అన్ని విధాల వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని ఈ సంఘటన బాధాకరమని పిఓ ఆదివాసీలకు స్పష్టం చేశారు. దీంతో ఆదివాసీలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ఆదివాసీలు పట్టు భట్టారు. ఆదివాసి కుటుంబాలతో పిఓ చర్చలు జరిపి లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా. కుటుంబంలో ఒకరికి ఉపాధి పాఠశాలలో హెల్త్ వాలంటీర్ నియామకం చేయడం జరుగుతుందని పిఓ హామీ ఇచ్చారు. సోమవారం గ్రీవెన్స్ లో వినత పత్రం అందజేయాలని స్పష్టం చేశారు. దీన్ని ఏకీభవించిన ఆదివాసీలు ఆందోళన విరమించి విద్యార్థి అంత్యక్రియలకు అంగీకారం తెలిపారు. ఇదిలా ఉండగా మన్యం జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు తిరుపతిరావు. మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు నియామకం లేకపోవడం విద్యార్థులు ఆరోగ్యం పట్ల పూర్తి స్థాయి దృష్టి సారించకపోవడం వలన విద్యార్థులు తరచు మృత్యువాత పడుతున్నారని ఇప్పటికీ ఆరుగురు గిరిజన విద్యార్థులు మృతి చెందారని ఈ విషయంలో గిరిజన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి సంతకం ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్లు నియమిస్తామని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు కాలేదని మంత్రి కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మృతుని కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క కుమార్తె కవిత మృతి చెందడం తండ్రి మండంగి బాలకృష్ణ.తల్లి చామంతి జీర్ణించుకోలేకపోతున్నారు. పెద్ద ఎత్తున హాస్టల్ వద్దకు ఆదివాసీలు చేరుకోవడంతో బత్తిలి సీతంపేట పాలకొండ ఎస్సైలు పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోలమాంబ ను దర్శించుకున్న బేబీ నాయన

**మక్కువ, అక్టోబర్ 26, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం , శంబర గ్రామంలో వేంచేసి ఉన్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారిని బొబ్బిలి శాసనసభ్యులు , రాజవంశీయులు బేబీ నాయన శనివారం నాడు దర్శించుకున్నారు. నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయనా పోలమాంబ అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శంబర ఎంపీటీసీ సభ్యులు తీళ్ల పోలినాయుడు తో పాటు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న బేబీ నాయన కు ఆలయ పూజారులు కండుతో సత్కరించారు. అమ్మవారిని దర్శించుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నేను వెంట శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు మినహా గ్రామానికి చెందిన మరి ఏ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరు కాకపోవడం విశేషం.!






## పార్శిల్ కౌంటర్' బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర

- ఆర్థిక సాయం అందించాలని రవాణా శాఖామంత్రి, ఆర్టీసీ ఎండీకి వినతి
- గంటల వ్యవధిలోనే రూ.9.75 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం

**పార్వతీపురం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పార్శిల్ కౌంటర్ వద్ద ఈనెల 19న దీపావళి సామగ్రి పేలుడు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో గాయపడి, వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అండగా నిలిచారు. శుక్రవారం విజయవాడ చేరుకొని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ను కలిశారు. బాధితులంతా పేదలని..



మానవతా దృక్పథంతో సత్వర సాయం అందించి, న్యాయం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర రవాణా శాఖామంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించి, పరిస్థితిని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన రవాణా శాఖ అధికారులు.గంటల వ్యవధిలోనే రూ.9.75 లక్షలను సత్వర సాయంగా విడుదల చేశారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే కార్యాలయానికి సమాచారం అందజేశారు. దీనిపై స్పందించిన బోనెల. మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎండీ ద్వారకా తిరుమలరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితులకు న్యాయం చేస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇందులో విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న ఎస్.రవి (డ్రైవర్ ) కి - రూ.50 వేలు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రెడ్డి రమేష్ (హమాలీ) - రూ.5 లక్షలు విజయనగరం కాస్వి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కె రమేష్ (టాటా మ్యాక్సీ) - 4 లక్షలు పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బి. సుందరరావు (రిక్షా కార్మికుడు) - రూ.25 వేలు మంజూరయ్యాయి.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణపై ప్రజా ఉద్యమం

- మండల వైకాపా కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు
- వైద్య విద్య ప్రైవేటీకరణపై సంతకాల సేకరణ
- నాగూరులో కన్వీనర్ అచ్యుతరావు ఆధ్వర్యంలో కార్యక్రమం

**గరుగుబిల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని.అదే విధంగావైద్య విద్యను వైద్య విద్య ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల ఉద్యమంలో భాగముగా సంతకాల సేకరణ కార్యక్రమంను



చేపడుతున్నా మని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు అన్నారు.మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శనివారం కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమమును నిర్వహించారు.ఈసందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ వైద్య విద్యను అందు బాటులోకి తీసుకు రావాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుడితే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రైవేటీకరణ ద్వారా వాటిని పేదలకు దూరం చేస్తు న్నారని పేర్కొన్నారు.పేదలకు అన్యా యం జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతరావు పేర్కొన్నారు.కోటి సంతకాల ఉద్యమంలో భాగముగా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమంకు మంచి స్పందన వస్తుందని వెల్లడిం చారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు, అక్కేన వెంకట నాయుడు, మిరియాల సింహాచలం, బొత్స అప్పలనాయుడు, అల్లు సింహాచలంనాయుడు, కేతిరెడ్డి శ్రీనివాసరావు, మిరియాల జగ్గు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు ప్రైవేట్ పరం చేస్తే ఆందోళన

**– స్పష్టం చేసిన మండల వైసీపీ నేతలు**



**కొత్తూరు, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొన్న నిర్ణయం విరమించు కోనేవరకు వైసీపీ చేస్తున్న ఆందోళన కొనసాగిస్తామని కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనంద రావు అన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు చేపడుతున్న కోటి సంతకాలు సేకరణ లో భాగంగా కొత్తూరు మండలంలో కొత్తూరు, మహర్తాపురం, పంచాయితీ లలో సంతకాలు సేకరణ కార్యక్రమం చే పట్టారు. ఈ సందర్భంగా చింతాడ మాట్లాడుతూ అధికారం లోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు ప్రైవేట్ పరం చేయాలన్న ప్రజా వ్యతిరేక నిర్ణయం వలనభవిష్యత్ లో పేదవానికి ప్రభుత్వ వైద్యం ఎండమావిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పరం చేయాలని తీసుకొన్న నిర్ణయం విరమించు కొనే వరకు ఆందోళన చేస్తూ, ప్రజల్లో చైతన్యం చేస్తున్నట్లు వారు తెలిపారు.మండలంలో గల అన్ని పంచాయతీ ల్లో సంతకాలు సేకరణ చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రం ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని, కూటమి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వలన వైద్యం, వైద్య విద్య పేద బడుగు వర్గాల ప్రజలకు అంద కుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి ప్రతినిధి సవర రమేష్, లక్ష్మీనారాయణ, పాపారావు,జి పోలయ్య,మాజీ సర్పంచ్ తీర్థంగి కృష్ణమోహన్, మహర్తాపురం సర్పంచ్ నాను బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు



**దేవరాపల్లి, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వారి ఇళ్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి నామాలు పెట్టుకొని అంతా కలిసి ఆయా గ్రామాలలో పొలాల వద్దగల పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు అనంతరం పాలు పోసి ఉల్లాసంగా గడిపారు. బాణాసంచారాలు వెలిగించి ప్రసాదాలు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన దేవరాపల్లిలో కస్నూరు, కొల్లి , వేచలపు, మిడతాడ, వరదరెడ్డి వారు అలా కుటుంబాల వారీగా వాళ్ల దేవుడి ఇంటి వద్ద నుంచి అందరూ కలిసి పుట్ట వద్దకు వచ్చి పుట్ట లో పాలు పోసి చలిమిడి, తేగల బుర్రగుంజు, నాగలి తువ్వాళ్ళు, పువ్వులు సమర్పించి చిమ్మిడి నివేదించి నాగదేవతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఏ. కొత్తపల్లిలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, సర్పంచ్ సత్య వెంకటరమణ గ్రామ సౌకర్యం ప్రజలందరూ ఆయు రారోగ్యంలతో సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం



**దేవరాపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** కృష్ణ రాయుడుపేట కల్వర్టు పనులను వెంటనే చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న హెచ్చరించారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కల్వర్టు కృంగి నెలలు గడుస్తున్న ఆర్ అండ్ బి అధికారులు స్పందించుకోవడం అత్యంత దౌర్భాగ్యం అన్నారు. దేవరాపల్లి నుంచి విశాఖపట్నం ప్రయాణించే విద్యార్థులతో పాటు వందలాది మంది అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సార్లు ఉద్యమాలు చేసిన అధికారులకు చలనం లేకపోవడం బాధాకరమన్నారు ఇదే పరిస్థితి కొనసాగితే భారీ జన సమీకరణతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వెంకన్న హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా మల్లవరం జాజాలమ్మ పండుగ

**అచ్యుతాపురం, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం లోని మల్లవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కండపల్లి శ్రీనివాసరావు, గీసాల నాగమణి ఆధ్వర్యంలో జాజాలమ్మ పండుగ అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి అమావాస్య రోజున నవదీన్సులను బుట్టలో వేసి నాగుల చవితి వరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు చేయడం జరుగుతుందని, పూర్వం నుండి వస్తున్న ఆనవాయితి జాజాల అమ్మవారిని గౌరీ పార్వతి పూజగా భావించి పూజలు చేయడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితి అని, పెళ్ళికాని, సంతానం లేని స్త్రీలు ఈ జాజాల అమ్మవారి బుట్టని పట్టుకుంటే శుభం జరుగుతుందని నమ్మకంతో ప్రతి సంవత్సరం చుట్టూ పక్కగ్రామాల ప్రజలు కూడా ఈ పూజ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నమరాజు వాసు,దొప్పర్ల సర్పంచ్ బీజేపీ నాయకులు చిన్నారావు, పిన్నమరాజు, చిన్ని శ్రీనివాసరావు సత్తిబాబు రవింద్ర రాజు,చందక శివ,బాబ్జి,చిరంజీవి, రాజు,తిరుమల రావు,నాగేశ్వరరావు, గీసాల లోవ, వెంకటి,సూరిబాబు,నగేష్, చంద్ర శ్రీనివాసరావు రోజా లోకేష్తండి బోయిన ప్రగడ శ్రీను ప్రసాద్,చిన్ని రాజులు చంద్ర శ్రీనివాసరావు రోజా లోకేష్ ప్రగడ శ్రీను గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు

**విశాఖపట్నం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్సిటీ ఔట్ గేట్ సమీపంలో సందాని ఇస్లామిక్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాజరత్ మహబూబ్ సుభాని, గౌస్ పాక్ వారి గ్యార్మీ షరీఫ్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మధ్యాహ్నం అసర్ నమాజ్ అనంతరం ఖురాన్ ఖాని, సాయంత్రం సమీప పరిసర ప్రాంతాల్లో గౌస్ పాక్ వారి సందల్ సందాని ఇస్లామిక్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు జరిగింది. నరై తక్బీర్ అల్లాహు అక్బర్, గౌస్ క దామాన్ నహి చోడేంగే అంటూ గౌస్ అజం వారిని ప్రశంసిస్తూ వారి భక్తిని చాటుకున్నారు. అనంతరం రాత్రి గౌస్ పాక్ నిషాని వద్ద సలాతు సలాం, ఫాతేహా, సర్కార్ గౌస్ పాక్ వారి జెండా ఆవిష్కరణ జరిగింది. పెద్ద ఎత్తున (తబ్ రుఖ్), ప్రసాద వితరణ, ఆమ్ దావత్ జరిగింది. నగర పరిసర ప్రాంతంల నుండి పెద్ద ఎత్తున ముస్లిం లు పాల్గొన్నారు.



## దేవరాపల్లిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**దేవరాపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిన తుఫాన్ ప్రభావంతో 26 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాల మేరకు దేవరాపల్లి తహశీల్దార్ పి. లక్ష్మీదేవి అధికారులతో శనివారం సమావేశమై తుఫాన్ పరిస్థితులపై సమీక్షించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అత్యవసర సమయంలో 08934-294458, 98857-18901 నంబర్లలో సంప్రదించవచ్చని అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని తహసీల్దార్ సూచించారు. శారదా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



## తుఫానుకు కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు

**మునగపాక, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** 27,28,29 తేదీలలో భారీ వర్షాలు, ముంతే తుఫాను ప్రభావం వల్ల ముందు జాగ్రత్త చర్యలుగా మండల కేంద్రమైన మునగపాకలో మండల తహసిల్దార్,మండల పరిషత్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు, తీవ్ర వాయుగుండం భారీ వర్షాలు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే 08924257624, 08924257659, నంబర్లకు ఫోన్ చేస్తారని తెలిపారు, ఈ మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ఈవీఎం గోదాము వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**: డి ఆర్వో వై. సత్యన్నారాయణ రావు**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఈ వీ ఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ) గోదాము వద్ద సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు సిబ్బందిని ఆదేశించారు. మాసంతపు తనిఖీలో భాగంగా శనివారం మధ్యాహ్నం అనకాపల్లి స్థానిక జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ) గోదాము ను డిఆర్వో వై. సత్యనారాయణ రావు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము వద్ద పరిస్థితులను మరియు సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లనుఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, ఉప తహసీల్దార్ ఎస్ వి ఎస్ వాసు నాయుడు, షేక్ ముజీబ్, అనకాపల్లి అగ్ని మాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పి నాగేశ్వరరావు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుల చవితి పర్వదిన వేడుకలు

నరసన్నపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలో నాగుల చవితి పర్వదినాన్ని పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ ప్రజలంతా సమీపంలోని పుట్టల వద్దకు వెళ్లి నాగేంద్రుడికి పూజలు నిర్వహించారు. పాడిపంటలకు అండగా నిలిచి రైతులకు నాగేంద్రుడు సహకరించాలని వేడుకున్నారు. నరసన్నపేట పట్టణానికి చెందిన నేతింటి విశ్వేశ్వరరావు కుటుంబీకులు తమ వ్యవసాయ క్షేత్రంలో నాగదేవతా పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. నరసన్నపేట పట్టణ ప్రజలందరికీ నాగుల చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# వరాహ లక్ష్మీ నరసింహ దేవాలయం లో సంకట హర చతుర్ధసి



**కొత్తూరు, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మహాసింగి గ్రామంలో వెలసిన స్వయంభూ లక్ష్మీ నరసింహ దేవాలయంలో నవంబర్ 8న సంకట హర చతుర్ధసి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు గోగుల వర ప్రసాద నాయుడు తెలియజేశారు. పవిత్ర కార్తీకమాస పుణ్య దినాలలో కాందూరు గోపాల కృష్ణ మాచార్యుల చే దేవాలయం లో సంకట హర చతుర్ధసి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియ జేశారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ అనంతరం ఆరు గంటలకు పంచామృత అభిషేకం జరుగుతుందని తెలిపారు. తర్వాత భక్తులకు స్వామి వారి దర్శనం కు ఏర్పాట్లు నిర్వాహకులు చేశారు. పది గంటలు నుండి 12గంటలవరకు యాలాల శ్రీనివాసరావు తో ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పబడుతుందని ఆలయ నిర్వాహకులు వెల్లడించా రు. 12 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్తీక మాస మహా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంకట చతుర్దశి రోజున మహిళల చేత కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు పర్యవేక్షణ జరుగునని నిర్వాహకులు వెల్లడించారు. స్వామివారి దర్శనం కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ నిర్వాహకులు గోగుల వర ప్రసాద నాయుడు, శెట్టి భానోజీరావు తెలియ జేశారు. ఇందుకోసం గోడపత్రిక ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

## మండలంలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు



**అచ్చుతాపురం , అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వారి ఇళ్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి నామాలు పెట్టుకొని అంతా కలిసి ఆయా గ్రామాలలో పొలాల వద్దగల పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు అనంతరం పాలు పోసి ఉల్లాసంగా గడిపారు. బాణాసంచారాలు వెలిగించి ప్రసాదాలు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంలో కుటుంబ సమేతంగా వారు అలా కుటుంబాల వారీగా వాళ్ల దేవుడి ఇంటి వద్ద నుంచి అందరూ కలిసి పుట్ట వద్దకు వచ్చి పుట్ట లో పాలు పోసి చలిమిడి, తేగల బుర్రగుంజు, నాగలి తువ్వాళ్ళు, పువ్వులు సమర్పించి చిమ్మిడి నివేదించి నాగదేవతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామ సౌకర్యం ప్రజలందరూ ఆయు రారోగ్యంలతో సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మల్లవరంలో ఘనంగా జాజులమ్మ తల్లి పండగ



**అచ్చుతాపురం, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలం.మల్లవరం గ్రామంలో ఘనంగా నాగుల చవితి పర్వదిన జాజుల్మ తల్లీ ఊరేగింపులో పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు కుటుంబాల కలయికలకు, అనుబంధాలు ఆత్మీయతలు కొనసాగడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి హిందూ పండుగలోనూ ఒక పరమార్ధం దాగి ఉంటుందని, వాటిని తూచా తప్పకుండా ఆచరించడం మనందరి బాధ్యత అని అన్నారు. చెట్లను, పక్షులను, జంతువులను కూడా దేవుళ్ళుగా భావించి పూజించడం హిందూ సాంప్రదాయంలో ఒక భాగం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పెద్దలు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకున్న

- వైయస్సార్ పార్టీ సమన్వయకర్తలు



**అచ్యుతాపురం, అక్టోబర్ 24, మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని నాగుల చవితి సందర్భంగా భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నా అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన... మాజీమంత్రివర్యులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, చోడవరం నియోజవర్గ సమన్వయకర్త. గుడివాడ అమర్నాథ్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త .శ్రీ.కరణం ధర్మశ్రీ బిఅనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మరియు బోద్దపు ఎర్రయ్య దొర , కౌన్సిలర్లు మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్ లో జరుగనున్న స్కూల్ గేమ్స్ ఉషూ ఛాంపియన్షిప్ పోటీలుకు ముగ్గురు ఎంపిక

నర్సీపట్నం, అక్టోబరు 25, మేజర్‌న్యూస్: 69 వ జాతీయ స్థాయి



స్కూల్ గేమ్స్ ఉషూ ఛాంపియన్షిప్ పోటీలు లకు నర్సీపట్నం కు చెందిన ముగ్గురు క్రీడాకారినులు ఎంపిక అయినట్లు నిర్వాహకులు తెలిపారు. అండర్ 17 బాలికల ఉషూ స్టేట్ టోర్నమెంట్ లో 3 స్వర్ణ పతకాలు సాధించిన అమ్మాయిలు ఆంధ్రప్రదేశ్ అండర్ 17 బాలికల టీమ్ తో జమ్మూ కాశ్మీర్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించు జాతీయ స్తాయి ఉషు టోర్నమెంట్ లో పాల్గొనడానికి విజయవాడ బయలుదేరి వెళ్లారు అక్కడ నుండి స్టేట్ స్కూల్ గేమ్స్ వారు ఆధ్వర్యం లో వెళతారు సకిరెడ్డి హరిణి లండ ఐశ్వర్య . బొమ్మల ప్రేమ జ్యోతి పాల్గొంటున్నారు టీమ్ కోచ్ గా ఉషు కోచ్ వేపాడ ప్రియాంక పాల్గొంటున్నారు అని నింజాస్ అకాడమీ కోచ్ అబ్బు తెలిపారు శాప్ కోచ్ అబ్బు మాట్లాడుతూ నేషనల్ లో పాల్గొనె వారికి మెడల్స్ సాధించే వారికి కాష్ అవార్డ్స్ తొ పాటు ఉద్యోగ అవకాశాలు అత్యున్నత చదువులకు స్పోర్ట్స్ కోటా కింద ఇస్తున్నారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని మెడల్స్ సాదించాలని కోరారు.

## వాకపల్లిలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం



**దేవరాపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలం వాకపల్లి గ్రామంలో జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు బుగత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ దేవరాపల్లి మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు హాజరై మాట్లాడారు. 40 సంవత్సరాలుగా యధావిధిగా సాగిస్తున్న గ్రామ సచివాలయ వ్యవస్థను పునర్నిర్మిస్తూ గ్రామ స్వరాజ్యానికి నిఘంటువుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారన్నారు. ఆయన ఆశయాలతో సగర్వంగా ముందుకు నడుస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు సూచన మేరకు ప్రతి ఒక్క జనసేన నాయకులు, కార్యకర్తలు బలంగా పనిచేస్తారని ఆశిస్తున్నానన్నారు. కూటమిలో భాగంగా కూటమి పార్టీలు ఏ అభ్యర్థిని ప్రకటించిన కూటమి విజయానికి కృషి చేయవలసిందిగా జన సైనికులకు, నాయకులకు రామ్మూర్తి నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొండనాయుడు పుట్టినరోజు వేడుకలు



**రావికమతం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** తాజా మాజీ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు పుట్టినరోజు వేడుకలు ఆదివారం కార్యకర్తలు ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. మండలంలో టి. అర్జాపురం లో కొండ నాయుడు స్వగృహం లో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా రానున్న స్థానిక ఎన్నికల్లో ఉన్నతమైన పదవి అందిపుచ్చుకోవాలని పలువురు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పార్టీ ప్రతిపక్షం లో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు ను ఏకత్రాటీ పై నడిపించేందుకు, కప్పగంతులు వేయకుండా జాగ్రత్తలు తీసుకొనడంలో కొండ నాయుడు కృషి ని గుర్తుకు తెచ్చుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో నాయుడుకు అధిష్టానం ఏ పదవి ఇచ్చినా సమిష్టిగా గెలిపించుకుంటామని టిడిపి కార్యకర్తలు భరోసా ఇచ్చారు.

## ప్రోటోకాల్ పై ఫిర్యాదు

**మునగపాక, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో మల్లవరం, గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ దక్షిణేశ్వర స్వామి ఆలయం కార్తీక మాస వారోత్సవాల్లో భాగంగా ప్రోటోకాల్ పాటించలేదని మల్లవరం సర్పంచ్ ఇందల హేమలత సింహాచలం నాయుడు ఆరోపించారు, ఆలయ ఈవో కూటమి ప్రభుత్వం కార్యకర్తల పని చేస్తుందని ఆరోపించారు,దేవాలయ భూములన్నీ మల్లవరం గ్రామంలో ఉన్నాయని,గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ కు చెప్పకపోవడం, ఆహ్వాన పత్రికలో పేరు లేకపోవడంపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ ఇందల హేమలత సింహాచలం నాయుడు అన్నారు.

# సర్దార్ జయంతి సందర్భంగా ఐక్యతా యాత్ర

**- ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపు**

**- పెద్ద ఎత్తున యువత భాగస్వామ్యులు కావాలి**

**- రాష్ట్ర కో-కన్వీనర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు**



**శ్రీకాకుళం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లాలో నిర్వహించే 'సర్దార్‌@150 యూనిటీ మార్చ్' (ఐక్యత యాత్ర)లో యువతతో సహా అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కార్యక్రమం వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 6, 2025న 'మై భారత్' నేతృత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన 'సర్దార్‌@150 యూనిటీ మార్చ్'ను ప్రారంభించిందని అన్నారు. మంత్రిత్వ శాఖ ఇచ్చిన లక్ష్యం మేరకు జిల్లా స్థాయిలో మూడు రోజుల పాదయాత్రలు (అక్టోబర్ 31 - నవంబర్ 25, 2025) చేపట్టాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తూ 3 రోజుల పాటు పాదయాత్ర చేపడతారని, అక్టోబర్ 31, ఉదయం 07.00 గంటలకు సూర్య మహల్ జంక్షన్ నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆడిటోరియం వరకు సుమారు 500 మంది పౌరులతో మొదటి జిల్లా స్థాయి పాదయాత్ర ఉంటుందని, అనంతరం అంబేద్కర్ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమం, సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ, దేశంలోని సంస్థానాలను విలీనం చేసి, బలమైన భారత దేశ నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, జిల్లాలో కూడా ప్రజలు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా జరుగుతున్నందున అన్ని వర్గాల ప్రజలు, యువజన సంఘాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఎన్జీవో సంస్థలు పాల్గొని ఆత్మనిర్భర్ భారత్ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, సమావేశాలు, మూడు రోజుల పాదయాత్రలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. మై భారత్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ పాద యాత్రలు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మై భారత్' ద్వారా వికసిత్ భారత్ పాద యాత్రలు నిర్వహిస్తోందని అన్నారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ జాతీయ గౌరవాన్ని పెంపొందించడానికి, యువతలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేయడానికి స్మారక, భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా రాష్ట్ర నిర్మాణంలో 'జన్ భాగీదారీ' అనే ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. https://mybharat.gov.in/pages/unity_march పోర్టల్ ద్వారా నిర్వహించబడుతున్నాయని, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

## అమర వీరుల వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన,డిబేట్ పోటీలు



**శ్రీకాకుళం, అక్టోబరు 25, మేజర్‌న్యూస్:** అమర వీరుల వారోత్సవాల కార్యక్రమాల లో భాగంగా శనివారం ఎచ్చెర్లలోని ఆర్మ్ రిజర్వ్ విభాగం పోలీసు ఫంక్షన్ హాల్‌లో ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ శేషాద్రి ఆధ్వర్యంలో రెండు విభాగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మొదటి కార్యక్రమంగా, ఎచ్చెర్ల అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థుల కోసం "లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన మరియు డిబేట్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళా, బాలల భద్రత పట్ల తమ ఆలోచనలను వ్యక్తపరిచారు. రెండవ కార్యక్రమంగా, సాయుధ బలగాల పోలీసు సిబ్బందికి "ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పాత్ర, వినియోగం" అనే అంశంపై వ్యాసరచన మరియు డిబేట్ పోటీలు నిర్వహించబడ్డాయి. పోలీసు సిబ్బంది తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, ఆధునిక టెక్నాలజీని పోలీసు సేవల మెరుగుదలకు ఉపయోగించే మార్గాలపై చర్చించారు. ఈ రెండు కార్యక్రమాలను అమర వీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ, యువత మరియు పోలీసు సిబ్బందిలో దేశభక్తి, సేవాస్ఫూర్తి మరియు సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించబడుతున్నాయి.

## ఇక్కడ పంచాయితీ చేతిపంపు ఉండాలే!

**- అధికారులు మాయం చేసిన చేతిపంపు**

**- ఆశ్చర్యం వ్యక్తం ప్రజలు**



**నరసన్నపేట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మారుతి నగర్ జంక్షన్ వద్ద ప్రజా అవసరాలు తీర్చేందుకు గ్రామపంచాయతీ కొన్నేళ్ల కిందట చేతిపంపును ఏర్పాటు చేసింది. స్థానికులు ప్రయాణికులు ఆ చేతి పంపు ఉపయోగించుకుని దాహార్తి తీర్చుకునేవారు. గ్రామపంచాయతీ అధికారులు పుణ్యమా అని అక్కడ ఉన్న చేతి పంపును పూర్తిగా తొలగించారు. ప్రజలకు అవసరమైన చేతి పంపు తొలగించేందుకు ప్రధాన కారణం అక్కడ ఏర్పాటు చేసిన ఆహా హోటల్ పార్కింగ్ స్థలం కోసమే అని స్థానికులు తెలియజేశారు. దినసరి కూలీలుగా బ్రతుకుతూ బ్రతుకు బండిని నడుపుకుంటున్న ఆటోవాలా పార్కింగ్ కూడా అక్కడ లేకుండా హోటల్ యాజమాన్యంతో కలిసి అధికారులు కుట్ర చేశారని ఆటో కార్మికులు గతంలో ఆందోళన కూడా చేశారు. అధికారులు మాత్రం సంపూర్ణంగా హోటల్ యాజమాన్యానికి సహకరించి స్వామి భక్తిని ప్రకటించారు. ప్రస్తుతం ప్రజా అవసరాలు తీర్చే చేతిపంపు మాయమైంది. ఆటో స్టాండ్ మాయమైంది. అధికారులు ప్రజాప్రతినిధులు తలుచుకుంటే ప్రజా అవసరాల కంటే వ్యక్తిగత అవసరాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారని ఈ సంఘటన తెలియజేస్తుంది.

## మల్లవరం లో వైయస్సార్ పార్టీ కటౌట్ చింపివేత



**అచ్చుతాపురం, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంలో మల్లవరం పంచాయతీలో జాజిలమ్మ జాతర సందర్భంగా శనివారం వైసిపి పార్టీ తరపునుంచి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది ఇదే రోజు ఎమ్మెల్యే రావడం జరిగింది అయితే అక్కడున్న జరిగింది కూటమి కూటమినాయకులు జీర్ణించుకోలేక వైసీపీ ఫ్లెక్సీలను చీల్ చేయడం జరిగిందిని వైయస్సార్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వైయస్సార్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఇలాంటి సాంస్కృతి మరెప్పుడూ లేదు రాష్ట్రంలో రెడ్ బుక్కు ఆధారంగా పరిపాలన జరుగుతుంది దీనిపట్ల మల్లవరం యొక్క ప్రజలు నరేంద్రపురం గ్రామంలో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు రాబోయే రోజుల్లో సర్పంచ్ ఎన్నికలు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు జరుగుతున్నాయి కావున ఈ సందర్భంలో ఈ పంచాయతీలో వైసిపి పట్టు సాధిస్తాదని భయంతో కూటమి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి మల్లవరం పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు పిన్నమ్మ రాజు రవీంద్ర రాజు , చందక శ్రీనివాస రావు , బోజ సూరేష్ సూరిబాబు అప్పలరాజు ప్రగాఢ శ్రీనివాసరావు , కిల్లాడి చిన్నబాబు , ధూళి బాలకృష్ణ , ధూళి తాతయ్య రమణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలందరూ విషముపై ఖండిస్తున్నారు.

## డొంకినవలసలో మహావీర్ భూములపై గ్రామసభ



**బాడంగి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** బాడంగి మండలం డొంకినవలస గ్రామంలో మహావీర్ జ్యూట్ మిల్లు కంపెనీ భూములపై రైతుల ఆవేదనతో శనివారం కూడా గ్రామసభ నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆర్డీఓ రామ్మోహన్‌రావు, తహసీల్దార్ వరప్రసాద్ హాజరయ్యారు. సుమారు గా 1980లో నెలిమర్ల మహావీర్ జ్యూట్ మిల్లు సంస్థకు సర్వే నంబర్లు 2 నుండి 8 వరకు గల సుమారు 32 ఎకరాల జి రాయితీ మెట్టు భూములను ఎకరాకు రూ.1800 చొప్పున విక్రయించినప్పటికీ, సంస్థ హామీ ఇచ్చిన ఉపాధి ఉద్యోగ జ్యూట్ మిల్లు స్థాపన ఇప్పటివరకు జరగలేదని వారు అప్పటినుండి రాలేదని తాము ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, కంపెనీ ఎటువంటి కార్యకలాపాలుప్రారంభించనందున ఆ భూములు మాకే చెందాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రామ్మోహన్‌రావు రైతుల విన్నపాలను శ్రద్ధగా విన్నారు చట్టపరంగా నడుచుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొబ్బిలి ప్రముఖ వైద్య నిపుణులు ఆర్మీ పల్లి గోపీనాథ్, బాడంగి మాజీ జెడ్పిటిసి ఆర్మపల్లి సింహాచలం బాడంగి ఎస్ ఐ జె తారకేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ రోడ్డులో పాము కలకలం



**నరసన్నపేట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** స్థానిక కళాశాల రోడ్డులో శనివారం ఉదయం నాగుపాము కలకలం రేపింది. నిత్యం రద్దీగా ఉన్న కళాశాల రోడ్లో ఉదయం ఒక్కసారిగా చెట్టు మీద నుండి రోడ్డుపైకి నాగు పాము పడింది. నాగుల చవితి రోజు నాగుపాము కనిపించడంతో చాలామంది పామును చూసేందుకు ఎగబాకారు. జనాలు గొడవకు పాము పక్కనే ఉన్న ఇంటర్నెట్ షాపు షట్టర్ లోకి దూరిపోయింది. షాపు యజమాని పాములు పట్టేవాడిని తెప్పించి నాగుపామును పట్టి సురక్షితమైన ప్రాంతంలో విడిచిపెట్టారు.

## కోటి సంతకాల ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

**నెల్లిమర్ల, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్యకళాలలు ప్రయివేటీకరణను నిరసిస్తూ ఈనెల 28న నిర్వహించనున్న కోటి సంతకాల ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వైసిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు కోరారు. శనివారం ఆయన నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. వైసిపి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గౌతంరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందుబాటులోకి తేవడానికి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాలలు నిర్మాణం చేపడితే వాటిని చంద్రబాబు ప్రయివేటీకరించడం దారుణమన్నారు. వైద్య కళాశాలు ప్రయివేటీకరణతో పేదలకు ఖరీదైన వైద్యం, విద్య దూరమవుతోందని చెప్పారు.

## తెర్లాం లో ఘనంగా నాగుల చవితి వేడుకలు



**తెర్లాం, అక్టోబరు 25, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాముల వలస లో భక్తులు సమీప మామిడి తోటల్లో వెలసిన పుట్ట దగ్గర కు వెళ్లి నాగేంద్రుని కి పాలు నూముద్ద లు కోడి గుడ్డు లు పండ్లు పాలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతీ ఏటా జరుపు కు నే చవితి వేడుకలు ఈ ఏడాది పాడి పంటలు సమృద్ధిగా ఉన్నాయన్న ఆనందంతో ఆబాల గోపాల సైతం నాగదేవతను అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం మందుగుండు సామాగ్రిని కాల్చి తమ భక్తిని చాటుకున్నారు. పంట పొలాలకు వెళ్లేటప్పుడు తమని కాచి కాపాడాలని కోరు కున్నారు. అదే విధంగా నందిగాం తె ర్లాం వెలగ వలస పెరు మాలి నేమలా కాగాం తదితర గ్రామాల్లో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# బోణీ కొట్టని బంగారు కుటుంబాలు!



**- దత్తత కార్యక్రమాన్ని గాలికొదిలేసిన అధికారులు.!**

**- అర్హులు 3211కుటుంబాలు. అంకె లెక్కలకే పరిమితం.!**

**మెరకముడిదాం, అక్టోబరు 25, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పీ 4 లో ఎంపిక చేసిన బంగార కుటుంబాలు దత్తత కార్యక్రమం మెరకముడిదాం మండలం లో ప్రహసనంగా మారి అపహాస్యము పాలయ్యింది. అధికారుల ఉదాసీనతో ఈ కార్యక్రమం అంతా ఉత్తుత్తిదే అన్నట్లు ఉందన్న విమర్శలు వస్తున్నాయి. బంగారు కుటుంబాలుగా మండలములో 3211 కుటుంబాలును పి 4 సర్వేలో ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే ఇంత వరకు కనీసం ఒక బంగారు కుటుంబాన్ని కూడా దత్తత ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటే, అధికారుల అలసత్వం ను అర్ధం చేసుకోవచ్చు. సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రక్కనున్న దత్తిరాజేరు మండలంలో పర్యటన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు ప్రభుత్వము కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఆయన చేతుల మీదుగా రెండు బంగారు కుటుంబాలను కుటుంబాలను దత్తత చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కార్యక్రమం అమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించిన విషయం పాఠకులకు తెలిసే ఉంటుంది. అయినా ఇక్కడ అధికారులకు ఇవేమీ పట్టలేదు. మెరకముడిదాం మండలంలో కనీసం ఒక్కటంటే ఒక్క బంగారు కుటుంబం కూడా ఇంత వరకూ ఆచరణకు నోచుకోలేదు. సరి కదా దానిపై అధికారులకు ధ్యాసే లేదు. ఆదరా బాదరాగా పీ4 సర్వే చేసిన చేసిన అధికారులు ఆ" డేటాను" మూలన పడేశారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అట్టడుగున ఉన్న కుటుంబాలను గుర్తించి వారిని ఆర్థికంగా సామాజికంగానూ,బలోపేతం చేసేందుకు ఈ పీ 4 సర్వే సారాంశం. అధికారులు తీరుతో గుర్తించే బంగారు కుటుంబాలు ఉనికే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఒక్క కార్యక్రమమే కాదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా మండల అధికారులు అమలు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదాహరణగా చెప్పాలంటే అధికారుల అలసత్వంతో నిరక్షరాస్యుల కోసం అమలు చేసిన"ఉల్లాస్" అంతా ఉత్తుత్తిగా మారింది. రైతుల కోసం మంజూరు అయిన గోసాలలు ఒకటి రెండు మినహా, మిగిలినవి గోడెక్కాయి. మరో పక్క బీసీలును ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన బీసీ రుణాలు కార్యక్రమం బ్యాక్ అయిపోయినట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఇలా చెప్పుకుంటూ పోతే అధికారులు ఏ ఒక్క కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సఫలీకృతం చేయలేదని తేలిపోయిందని లబ్ధిదారుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పథకాల అమలుకు ప్రాధాన్యం ఇచ్చి, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల శ్రద్ధ చూపాలని పలువురు.

# ప్రమాదం అని తెలిసినా

**- పట్టించుకోని విధ్యుత్ శాఖ**

**-విరిగిన విద్యుత్ స్తంభం..తప్పిన ప్రమాదం?**

**దత్తిరాజేరు, మేజర్‌న్యూస్:** మండలంలో మజ్జిపేట గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈసంఘటన పట్టపగలే చోటు చేసుకున్నప్పటికి ఎటువంటి ప్రమాధం లేకపోవడంతో చుట్ట ప్రక్కల వాళ్ళు ఊపిరి పీల్చుకున్నారు.గత కొన్నినెలలుగా విధ్యుత్ స్థంభం ప్రమాదకరంగా ఉన్నప్పుటి కి విధ్యుత్ శాఖ సిబ్బంది తాత్కలికంగా కర్రలు కట్టి నిర్లక్ష్యంగా విడిచి పెట్టారని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రమాదం జరిగి ఉంటే పరిస్థితి ఏంటి అని చుట్టుపక్కల వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి ప్రమాకర విధ్యుత్ స్థంబాలను గుర్తించి, సరిచేసి ప్రాణాపాయప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# భక్తి శ్రద్ధ లతో నాగమ్మకి పూజలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల దంపతులు**

**లక్కవరపుకోట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండలం లో శనివారం నాగుల చవితి పర్వదినం సందర్భంగా అన్ని గ్రామాలలోని ప్రజలు తమ దగ్గర లో గల పొలాలలోని పుట్టల దగ్గర కీ చిన్నా పెద్ద అందరు తమ కుటుంబాలతో గుంపులుగా వెళ్లి భక్తి శ్రద్దలతో తమకి తోచిన విదంగా నాగమ్మని పూజించారు ఈ సందర్భంగా నాగమ్మ పుట్టలో పాలు పోసి గుడ్లు వేసి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు రాత్రి పగలు చీకటి లో పొలాలలో ఎక్కడ ఏ స్థితి లో కూడా ఎటువంటి హాని చేయవద్దు అని వేడుకున్నారు టపాసులు పేల్చి సంతోషం గా సందడి గా పండగ చేసుకున్నారు ఖాసాపేట గ్రామం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆమె కుటుంబ సభ్యులు నాగుల చవితి పూజలో పాల్గొన్నారు అ నాగమ్మ దీవెనలు మన అందరి పై ఉండాలి అని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు అందరం సంతోషం గా జీవించాలని కోరుకుంటూ నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు.



# సురక్ష యాప్ ద్వారా కల్తీ మద్యాన్ని కనిపెట్టవచ్చు

**: సిఐ చిన్నం నాయుడు**

**బొబ్బిలి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని 25 మద్యం దుకాణాలు మరియు మూడు బార్ అండ్ రెస్టారెంట్లు దగ్గర ఏపి ఎక్సైజ్ సురక్ష యాప్ ను మధ్యం దుకాణాలు వద్ద ఉంచడం జరుగిందని ఎక్సైజ్ సిఐ పి. చిన్నం నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించి కరపత్రాలను మద్యం వినియోగం దారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ యాప్ ను దాదాపు 500 మందితో డౌన్లోడ్ చేయడం జరిగింది. ఈ యాప్ ను ఉపయోగించి బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో అమ్ముతున్న మద్యం సీసాల నాణ్యతను పరిశీలించవచ్చు. మద్యం సీసాలు యొక్క నాణ్యతను చెక్ చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిందని తెలిపారు.



# ప్రమాదాల నివారణకు ముళ్లపొదల తొలగింపు



**పూసపాటిరేగ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** రహదారుల ప్రమాదాల నివారణ చర్యలకు పోలీసులు శనివారం శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు ప్రమాదాల్లో అత్యధికంగా మృత్యువాత పడుతుండడంతో రహదారులను బాగు చేసే విధంగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మండలంలోని చోడమ్మ అగ్రహారం జాతీయ రహదారి నుండి కుమిలి మార్గంలో వెళ్లే రహదారి మార్గాన్ని పిచ్చి మొక్కలతో పాటు ముళ్ళ పొదలను తొలగించే చర్యలను చేపట్టారు. ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యంగా రహదారి మలుపులతో పాటు వాహనాలకు ఇబ్బందికరంగా ఉండే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రదేశాల్లో ప్రొక్లైనరు సహాయంతో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు చేపట్టారు. గతంలో ఇదే రహదారి మార్గంలో పలు రోడ్డు ప్రమాదాలు జరగడంతో తాజాగా పోలీసులు ఈ చర్యలు చేపట్టడం వల్ల వాహన చోదకులు హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు.

# అంగ రంగ వైభవంగా నందీశ్వర నీ ఊరేగింపు

**తె ర్లాం, అక్టోబరు 25 ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో నందీశ్వర అనుపు మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. శనివారం పాముల వలస గ్రామంలో సుమారు 20 రోజులు పాటు నందీశ్వర విగ్రహాలు ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహించి ముగింపు తిరువీధి ఉత్సవం చెక్క భజన కోలాటం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పారాపురం వారి సత్య సాయి బాల వికాస్ కోలాటం బాలలు చేసిన కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామ ఉత్సవ కమిటీ నిర్వాహకులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నందీశ్వరుని దర్శన నిమిత్తం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అదే విధంగా జగన్నాథ వలస గ్రామంలో శాలి వాహనాలు ఏర్పాటు చేసుకున్న నందీశ్వర విగ్రహ ఊరేగింపు కూడా విజయ వంతంగా నిర్వహించారు.



# వాడ వాడలా నాగుల చవితి పండగ

**- భక్తిశ్రద్ధలతో నాగేంద్రుడికి పూజలు నిర్వహించిన భక్తులు**

**కొత్తవలస, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు పట్టణ మరియు గ్రామాలలో నాగుల చవితి పండుగను శనివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఈ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో రైతులు పొలాలలో. తోటలో ఉన్న పుట్టల దగ్గరికి వెళ్లి . పాలు. గుడ్లు. నువ్వులతో తయారుచేసిన నువ్వుండలతో నాగేంద్రుడు కి .పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. పొలాల్లోపొలాల్లో తిరుగుతున్న మాకు ఎటువంటి క్రిమ్ కీటకాలతో హాని జరగకుండా కరుణించు కాపాడాలని బాణాసంచా కాలుస్తూ నాగేంద్రుడు పూజలు పూజలు చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. నాగుల చవితి పర్వదినాన పల్లెల్లో సందడి వాతావరణం ఏర్పడింది చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా వెళ్లి పొట్ట దగ్గర చేరుకొని తన ఇష్ట దైవమైన నాగేంద్రుడికి ఇష్టపూర్వకంగా భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగను ఘనంగా నిర్వహించారు.



# భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకున్న

**: ఎమ్మెల్యే సుందర్ ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్**



**అచ్చుతాపురం, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో. ఉత్తరాంధ్రలోనే పేరుగాంచిన భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల పంచరాత్రుల మహోత్సవాలలో భాగంగా నాగుల చవితి రోజు ఆఖరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి, జనసేన నాయకులుతదిరులు పాల్గొన్నారు.

# రామాలయం చిదంబరం స్వామి ఆలయ ఉత్సవాలలో సేవ చేసిన వారిని అభినందించిన కమిటీ చైర్మన్

**లక్కవరపు కోట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండలం లోని రంగారాయపురం గ్రామంలో గల పురాతన రామలయం అలాగే చిదంబరం స్వామి ఆలయాల పునరుద్ధరణ సందర్బంగా అలాగే ఉత్సవ విగ్రహాల ఆవిష్కరణ చిదంబరం స్వామి ఆలయ శిఖర యంత్ర పూర్ణ ఖలసస్థాపన ఉత్సవాలలోపాల్గొని తమ అమూల్య మైన సేవలు అలుపెరగకుండా అందించి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ చైర్మన్ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు కమిటీ సభ్యులు సమక్షంలో పలువురు యువత ను మహిళలను పెద్ద లను అభినందించడం తో పాటు మహిళలకు చీరలు పురుషులకు జత బట్టలు ఆలయ కమిటీ తరపున అందజేశారు 25 జతలు పెద్దవారికీ 18 జతలు యువత కీ కోలాటం మహిళా గ్రూప్ లకు చీరలు బహుమతి గా అందజేశారు ఈ సందర్భంగాఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్నో ఏళ్లుగా ఎటువంటి పునరుద్ధరణ లేకుండా సిదిలావస్థ లో వున్నా రామాలయం చిదంబరం స్వామి ఆలయాలను దప దపాలు గా గ్రామస్తుల సహకారం తో పునరుద్దరణ చేస్తూ వస్తున్నామని ఇప్పటికి సంతృప్తి కరమైన పునరుద్దరణ 50 లక్షల ఖర్చు తో



చేయగలిగాము అని సీతారాముల శాంతి కళ్యాణం వైభవం గా నిర్వహించడం జరిగింది అని ఈ దైవ కార్యక్రమం ఇంత గొప్పగా జరిగేందుకు తమ సహకారం అందించిన దాతలకు తమ వంతు సేవల ను చేసిన గ్రామస్థులకు ఆలయ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు అ సీతారాములు చిదంబర స్వామి ఆశీస్సులు వీరందరకి అందుతాయి అని అన్నారు ఈ కార్యక్రమం లో పెద్దలు కరెడ్ల కాశీ మహేష్ శ్రీనివాస్ కరెడ్ల శ్రీనివాసరావు అప్పన్న దొర దుల్ల మురళి చిదంబర రావు తదితరులు పాల్గొన్నారు.

## మంథా తుఫాన్ ప్రభావంతో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**: తాసిల్దార్ ఆదిలక్ష్మి**

**గుర్ల, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మంథా తుఫాను ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాసిల్దార్ ఆదిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వచ్చే 27,28, 29 వతేదీ వరకు మంథా తుఫాన్ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని చెప్పారు. తుఫాన్ ప్రభావం వలన ఈదురు గాలులు భారీ వర్షాలు, కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో



ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆదేశాలు మేరకు రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలను అప్రమత్తంచేయాలని సమస్యాత్మక గ్రామాల్లో అలర్ట్ చేయాలని ఆమె తెలిపారు. 28 అర్ధరాత్రి గాని, 29 తెల్లవారుజామున కాకినాడ సమీపంలో తుఫాన్ తీరం దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని తెలియజేశారు. అందువల్ల ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తుఫాను కారణంగా ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే కాల్ సెంటర్ నెంబర్ 98499 06486 కు ఫోన్ చేయాలన్నారు.

## ఘనంగా గౌరీ దేవి సంబరాలు



**చీపురుపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** గౌరీదేవి సంబరాలు పట్టణం లో శనివారం ఘనంగా ముగిసాయి. నాగులచవితి సందర్బంగా శ్రీ శ్రీ శ్రీ గౌరీదేవి సంబరాలు గవిడివీధి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరు బళ్ళువేశాలు, కొయ్యడాన్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ బళ్ళ వేశాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, మాజీ జెడ్పిటిసి మీసాల వరహాలనాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గవిడి వాసు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి సూర్యప్రకాష్, లోలుగు రామచంరరావు లు కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌరీదేవి ఉత్సవ విగ్రహాన్ని, ఘటాలను పట్టణం లోని అన్ని వీధుల్లో ఊరేగించి అనుపు మహోత్సవం నిర్వహించారు.

## చక్రవాతంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసీల్దార్ వరప్రసాద్

**బాడంగి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** తీర ఆంధ్రలో ఏర్పడిన చక్రవాతం నేపథ్యంలో వర్షాలు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉందని బాడంగి తహసీల్దార్ కె. వరప్రసాద్ తెలిపారు. శనివారం ఓ సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అందిన సూచనల మేరకు అన్ని శాఖలు తగిన చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ



ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. తక్కువ భూస్థాయి ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి సిబ్బందిని విధుల్లో ఉంచినట్లు వివరించారు. మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్, నీటి పారుదల, వ్యవసాయ, సివిల్ సప్లైస్, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఈపిడిసిఎల్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా రైతులు పంటలను రక్షించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని, తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామాల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఏపీఈపిడిసిఎల్ శాఖ విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు, "మానవ ప్రాణ నష్టం జరగకూడదు. ప్రతి మరణంపై ఆడిట్ జరుగుతుంది" అని హెచ్చరించారు. ఎవరూ కలెక్టర్ అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయం వదిలి వెళ్లరాదని అన్ని శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు వర్షాల సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించి, స్థానిక అధికారుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## పల్లా శ్రీనివాసరావు అత్తయ్య గోలగాని వెంకటలక్ష్మి మృతి పట్ల సంతాపం తెలిపిన

**:ఎమ్మెల్యే కోళ్ల**



**లక్క వరపు కోట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** లక్కవరపుకోట మండలం గంగుబూడి గ్రామంలో శనివారం మృతి చెందిన టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అత్తయ్య గొలగాని వెంకట లక్ష్మి భౌతిక కాయానికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొరకున్నారు ఈ కార్యక్రమం లో పల్లా శ్రీనివాస రావు తో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఎస్ కోట నియోజకవర్గం నుంచి రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, గొంప దుర్గా ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వర్షం నీరు నిల్వ లేకుండా చూడాలి

**- నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య**

**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రతిరోజూ వర్షాలు కురుస్తున్నందున వర్షం నీరు రోడ్లపై నిల్వ లేకుండా చూడాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. నగరంలో అనేక చోట్ల పారిశుధ్య పనులను పరిశీలించిన ఆయన పారిశుధ్య నిర్వహణ పట్ల తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రహదారులపై చెత్తలు గాని, భవన నిర్మాణ వ్యర్థాలు గాని ఉన్నట్లయితే సంబంధిత శానిటరీ సెక్రటరీ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే కాలువల్లో ఎప్పటికప్పుడు పూడికలు తొలగించే విధంగా చూడాలన్నారు. అక్కడక్కడ ఉన్న డస్ట్ బిన్లను ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేసి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ ను వేయాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో డస్ట్ బిన్ల వద్ద దుర్గంధ వాతావరణం వెదజల్లే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించాలని చెప్పారు.

## రానున్న తుఫాన్ దృష్ట్యా అధికారులు అప్రమత్తం గా ఉండాలి

**:స్పెషల్ అధికారి మురళీనాథ్**



**బొబ్బిలి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** రానున్న తుఫాన్ ను దృష్టిలో పెట్టుకొని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ అధికారి జి. మురళీనాథ్ తెలిపారు. ఈ మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సంబంధించిన అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 29 తేదీల్లో మంత తుఫాను గురించి చర్చ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. సదరు మీటింగు నకు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెంట గ్రామంలో నందెన్న సంబరాలు

**బొబ్బిలి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పెంట గ్రామంలో శనివారం నందెన్న సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెంటగ్రామంలో నాగులచవితికి నందెన్న సంబరాలు జరిగే విధంగా అక్కడి గ్రామస్థులు ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల వారు చవితి రోజున శ్రీగంగాగౌరీసహిత నందీశ్వర శ్రీపార్వతీవరవేంశ్వరంలను దర్శించుకుంటారు. వీటి విశిష్టత గురించి సమరసత సేవ సంస్థ అర్చకులు ధూపం వాసు తెలిపారు.



# ఎల్ కోట లో వైభవంగా గౌరమ్మ సంబరాలు

**లక్క వరపు కోట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ సంగం వీధిలో గౌరమ్మ సంబరాలు వైభవంగా నిర్వహిస్తున్నారు నాగుల చవితి సందర్భంగా గౌరమ్మ పీఠం వద్ద ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించడంతో పాటు మొక్కులు తీర్చు కున్నారు ఈ కార్యక్రమం లో మహిళలు పిల్లలు పెద్దలు పాల్గొని సందడి చేశారు.



# ఆరోగ్య సర్వేలు పారదర్శకంగా చేపట్టి వ్యాదులు గుర్తించాలి

**: ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్**

**సీతానగరం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపడుతూ వ్యాదులు గుర్తించాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. కె.వెంకటాపురం లో హెల్త్%ఒ%వెల్నెస్ కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య తనిఖీల రికార్డులు పరిశీలించి నమోదు అవుతున్న అనారోగ్య సమస్యల వివరాలు తెలుసుకున్నారు.వ్యాధి నిర్ధారణ పై స్పష్టత ఉండాలన్నారు. కేంద్రంలో మందులు తనిఖీ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి సర్వే తీరుపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు.సర్వే పారదర్శకంగా నిర్వహించి అసంక్రమిత వ్యాదులైన రక్తపోటు,మధుమేహం,క్యాన్సర్ లక్షణాలు గుర్తించాలన్నారు. ముఖ్యంగా నోటి,రొమ్ము,సర్వైకల్ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ముందస్తుగా గుర్తించి క్యాన్సర్ ముప్పు నుండి తప్పించే దిశగా కృషి చేయాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పై ఇదివరకే అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందనీ గుర్తు చేశారు.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్దేశించిన లక్ష్యాలను చేయాలన్నారు.స్కూల్, అంగన్వాడీ పిల్లల స్క్రీనింగ్ పై ఆరా తీశారు. ఏ చిన్న అనారోగ్య లక్షణాన్ని గుర్తించినా తక్షణమే చికిత్స అందేలా చూడాలన్నారు. సంచార చికిత్స శిబిరంలో దీర్ఘకాలిక రోగుల పర్యవేక్షణ,వారి ఆరోగ్యం మెరుగుపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం 104 వాహనంలో మందులు మరియు ఈసిజి పరికరం పని తీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంధ్య, వైద్య సిబ్బంది,104 సిబ్బంది ఉన్నారు.



# నాగులచవితి సందర్భంగా పెద్దూరులో జాతర

**- జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**- జాతర అనంతరం నిమజ్జనం కార్యక్రమం**

**గరుగుబిల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** నాగుల చవితి సందర్భంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో శనివారం జాతర జరిగింది. ఈజాతరకు పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ప్రతి సంవత్సరం పెద్దూరు గ్రామంలో గౌరీపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం నుండి నాగులచవితి వరకు ప్రతిరోజు పూజలు నిర్వహించడం ఆన వాయితి.నాగులచవితి రోజున జాతర జరిగిన అనంతరం ఈశ్వరుడు,పార్వతి, గంగాదేవి, ప్రతిమలను మేళ తాళాలతో తిరువీధి మహోత్సవ%శీ%ను నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు. ఈమేరకు జాతరకు మండల పరిధిలోని గరుగుబిల్లి, రావుపల్లి, బురదవెంకటాపురం, గొట్టివలస ,కొత్తపల్లి, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దూరు గ్రామంలో నాగుల చవితి సందర్భంగా నిర్వహించిన జాతరకు తరలివచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యముకు గురికాకుండా ఉండేలా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునా యుడు ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు.



# పాలకొండలో నిరసన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

**పాలకొండ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 28న జరగబోయే నిరసన ర్యాలీ కార్యక్రమంనకు సంబంధించిన పోస్టర్ ను శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, మాజీ శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ రౌతు హనుమంతరావు, వీరఘట్టం ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు, వైస్ ఎంపీపీ కణపాక సూర్యప్రకాష్, పట్టణ అధ్యక్షులు వెలమల మన్మథరావు, కౌన్సిలర్ లు దుప్పాడ పాపినాయుడు, కిల్లారి మోహన్ రావు, కడగల వెంకటరమణ, పల్లా భాను, ఎంపీటీసీలు కోట అజయ్ బాబు, సాయి, బలగ మన్మథరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఐటిఐ ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు

**- ఐటీడీ ఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్**



**సీతంపేట, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఐటిఐ శిక్షణల ద్వారా విద్యార్థులు విస్తృత ఉపాధి అవకాశాలు పొందవచ్చని సీతంపేట ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శనివారం ఆయన సీతంపేట ఐటిఐ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న అన్ని ట్రేడ్ల ల్యాబ్ లను పరిశీలించారు. ల్యాబ్ లో నిర్వహణ బాగుందని అన్నారు. అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఐటిఐ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత దూరప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేయాల్సి ఉంటుందని ఆ అవకాశాలను వదులుకోవద్దని అన్నారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయడం వల్ల అనుభవం వస్తుందని సూచించారు. దూరప్రాంతాలకు వెళ్లలేని వారు స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావంతో పాలకొండ లో నాగుల చవితి వేడుకలు



**పాలకొండ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం శుద్ధ చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, పాలకొండ వాసులు ఆనందోత్సాహాల మధ్య నాగుల చవితి పూజలను ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తూ, పట్టణంలో కాలనీలోని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పుట్ట వద్దకు వెళ్లి నాగరాజుకు ప్రత్యేక పూజలు చేశారు.మన పెద్దలు ప్రతీ నిత్యం తమ పరిసరాలలో సంచరించే నాగరాజుకు ఏడాదికి ఒక్కసారి నమస్కరించే గొప్ప సంప్రదాయాన్ని పెట్టారని, దానిని తాము తు.చ. తప్పకుండా ఆచరిస్తున్నామని పాలకొండ వాసులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల సంప్రదాయాన్ని అనుసరించి, బంధువులు, రక్త సంబంధీకులు అందరూ ఏకమై, తమ కాలనీలోని పుట్ట వద్దకు చేరుకున్నారు.అందరూ కలిసి పుట్టను వెతికి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాగరాజు తమ జోలికి రాకుండా, తమను మరియు తమ పరిసరాలను సుఖశాంతులతో కాపాడాలని వేడుకున్నారు. పుట్టలో పాలు, చలిమిడి, చిమ్మిలి వంటి నైవేద్యాలను సమర్పించారు.ఈ సందర్భంగా నాగుల చవితి సందర్భంగా పుట్ట వద్దకు వచ్చిన భక్తులు మాట్లాడుతూ, ఈ రకంగా అందరూ కలిసి ఒకే చోట ఏకమై పండుగ జరుపుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని మరియు ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలియ జేశారు. "ప్రతీ ఏడాది ఇలాగే అందరం కలిసి వెళ్లే భాగ్యం కలిగించాలని పైన ఉన్న భగవంతుడిని, కిందనున్న నాగరాజును వేడుకున్నాం" అని వారు సంతోషం వ్యక్తం చేశారు. 'ఓం నమశివాయః', 'ఓం నాగరాజాయనమః' అంటూ భక్తి పారవశ్యంతో మమేకమైన పాలకొండ

# హడ్డుబంగి విద్యార్థి మృతిపై SFI ఆందోళన: 50 లక్షల పరిహారం డిమాండ్

**పాలకొండ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హడ్డుబంగి గిరిజన ఆశ్రమం పాఠశాలలో మరణించిన ఎం.కవిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మూడవ రోజు జీప్ యాత్ర కొనసాగింది. ఈ యాత్ర పాలకొండ ఆశ్రమ పాఠశాల వద్ద నిరసనగా మారింది. SFI జిల్లా కార్యదర్శి టి. అఖిల్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. ఇటీవల 7 రోజుల్లోనే పి.అంజలి, టీ. కల్పన మృతి చెందగా, జిల్లాలో మొత్తం 14 మంది విద్యార్థులు అనారోగ్యంతో చనిపోయారని తెలిపారు. %ాచీవీ%లను నియమించాలి, పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి. లి హాస్టళ్ల వాలీచాలని గదులు, మురుగు కాలువల సమస్య, కలుషిత నీటితో ఉన్నాయని, దీనివల్లే విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని పేర్కొన్నారు. లి విద్యార్థికి రోజుకు ?55 ఖర్చు చేయడం పౌష్టికాహారం అందించడానికి సరిపోదని, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. మరణించిన 14 మంది విద్యార్థుల కుటుంబాలకు 50 లక్షలు, ఉద్యోగం ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని SFI స్పష్టం చేసింది.



## ఏయూలో ఘనంగా నాగులచవితి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయ సౌత్, నార్త్ క్యాంపస్ లలో నాగులచవితి ఉత్సవాలు పురస్కరించుకుని వేలాది మంది భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. మద్దిలపాలెంలో రద్దీగా ఉండడంతో పోలీసులు ట్రాఫిక్ నిరోదించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తులు పాలు పోసీ భక్తి శ్రద్ధలతో పూజించి ఎ దీవెనలు అందుకున్నారు.

## అనాధ పిల్లలకు అల్పాహారం అందించిన జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట జగన్



**ఆనందపురం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** తాళ్లవలస లిటిల్ హాగ్ ఆర్ఫనైజేషన్ లో అనాధ పిల్లలకు చవితినాడు అల్పాహారం భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట జగన్ అందించారు. అందులో భాగంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులతో నాగుల చవితి పండగను కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఇల్లాపు వెంకట్ జగన్ తెలిపారు.

## భీమిలి మూలకుద్దు లో యువకుడు మృతి...



**భీమునిపట్నం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం చిప్పాడ పంచాయతీ పాత మూలకుద్దు లో నాగులచవితి రోజు విషాదం చోటుచేసుకుంది. చిల్లా. శ్రీనివాస రెడ్డి (17) గోస్తని నదిలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు. భీమిలి సి. ఐ. తిరుమల రావు చిట్టీవలస ఫైర్ స్టేషన్ ఎస్. ఐ. నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ, పాత మూలకుద్దు కు చెందిన చిల్లా శ్రీనివాస రెడ్డి శనివారం ఉదయం 7 గంటలకు జాగాలు (బుట్ట) కడగడానికి గోస్తని నదిలోకి దిగాడు. తన కాలు జారడంతో నదిలో కొట్టుకుపోయాడు. మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు శ్రీనివాస రెడ్డి మృతదేహం గోస్తని నదిలో దొరికింది. మృతుడు శ్రీను తండ్రి చిల్లా.రమణ. ఇతనికి ఇద్దరు పిల్లలు. మొదటి సంతానం ఆడ పిల్ల, రెండవ సంతానం మృతుడు శ్రీను, ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. తన వారసుడుని కోల్పోయినందుకు తండ్రి,కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపించారు. భీమిలి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గూగుల్ డేటా సెంటర్ కోసం ఎస్సీ భూముల రక్షణకు పోరాటం



**ఆనందపురం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం, తర్లువాడ గ్రామంలోని ఎస్సీ దళితుల భూములను గూగుల్ డేటా సెంటర్ కోసం బలవంతంగా తీసుకోవడం సరికాదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సాంఘీక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఎస్సీ కమీషన్ ఛైర్మన్‌లకు లేఖ రాసి భూములను రక్షించాలంటూ విజ్ఞప్తి చేశారు. 1971లో ప్రభుత్వం 49 కుటుంబాలకు ఒక్కొక్కరికీ 2 ఎకరాలు, మరికొందరు కుటుంబాలకు 1 ఎకరా భూమి కేటాయించింది. రాళ్లు, రప్పల భూములను కష్టపడి సాగులోకి తెచ్చి, 54 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయం ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు. గత 10 సంవత్సరాలలో డంపింగ్ యార్డులు, బ్యాటరీ కంపెనీలు, ల్యాండ్ పూలింగ్ వంటి ప్రాజెక్టుల కోసం భూములను తీసుకోవడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే గౌరవ హైకోర్టు జోక్యం చేసుకొని జీవనాధార భూములను రక్షించడంతో భూములు మళ్లీ రైతుల చేతుల్లోనే ఉన్నాయి. ఇటీవల, రెవెన్యూ అధికారులు భూముల రీసర్వే పేరుతో భూములను గూగుల్ డేటా సెంటర్‌కు ఇవ్వాలని భయపెట్టారు. 16 అక్టోబర్ 2025న జిల్లా కలెక్టర్ ఎస్సీలను పిలిచి భూములు ఇవ్వాలని చెప్పగా, స్థానికులు "మా జీవనాధార భూములను అప్పగించలేం" అంటూ ఏడ్చారు. రైతులను ఒప్పించి, వారి ఇష్టం పూర్వకంగా భూములను ఇవ్వడం లేదా నష్టపరిహారం, ఇల్లు, ఉద్యోగం వంటి సమగ్రమైన పరిష్కారం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆంద్ర మాల్యాద్రి తెలిపారు. ప్రభుత్వ దృష్టి ఈ సమస్యపై సీరియస్‌గా ఉండి, ఎస్సీ భూముల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## నగర వాసులతో కిటకిటలాడిన విఎంఆర్‌డిఏ పార్కులు

### – ఉచిత ప్రవేశం కల్పించిన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కి ప్రశంసలు

**(మేజర్ న్యూస్, విశాఖపట్నం)**

నాగులచవితి సందర్భంగా నగరంలోని వి ఎం ఆర్ డి ఎ కు చెందిన పార్క్ లు నగరవాసులతో కిటకిటలాడాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ జనసందోహం తో పార్కుల్లో సందడి వాతావరణం కనిపించింది. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసేందుకు వచ్చే కుటుంబాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా వి ఎం ఆర్ డి ఎ కి చెందిన పార్క్ ల్లో ఉచిత ప్రవేశం కల్పించినట్లు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ప్రకటించారు. దీంతో విశాఖ చుట్టుపక్కల సమీప ప్రాంతాల ప్రజలు కైలాసగిరి, తెన్నేటి పార్కు, బీచ్ రోడ్డులో ఉన్న వుడా పార్కు, సెంట్రల్ పార్కుల వద్ద బారులు తీరారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న పుట్టల్లో పాలు పోసి, నాగదేవతకు భక్తితో కొలిచి, ప్రసాదాలు పెట్టి, మొక్కులు తీర్చుకున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకూ ఆయా పార్కుల్లో పూజలు చేసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఒకేసారిగా పెద్ద సంఖ్య లో నగరవాసులు పార్కుల వద్ద చేరుకోవటంతో పార్క్ ల పరిసరాల్లో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఉదయం పూజలు, బాణసంచా వెలిగించడం, అల్పాహారం తీసుకోవడంతో పాటు మధ్యాహ్నం భోజనాలు (పిక్నిక్) కూడా చేసి ఆనందంగా గడిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా నాగుల చవితి పురస్కరించుకొని వి ఎం ఆర్ డి ఎ కు చెందిన పార్క్ ల్లో ఉచిత ప్రవేశం కల్పించిన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కి నగర వాసులు ప్రశంసించారు. తామెప్పుడూ ఇంతగా ఆనందం గడపలేదని, బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా సంబరాలు చేసుకోలేదని సందర్శకులు పేర్కొన్నారు. ఇదంతా ఆయా పార్కుల్లో తమకు ఉచిత ప్రవేశం కల్పించడం వలనే అంటూ వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారి సేవల్ని కొనియాడారు. శనివారం నాగుల చవితి పూజలతో పాటు కుటుంబ సభ్యుల తో కలిసి రోజంతా పార్కుల్లోసరదాగా గడిపేందుకు అవకాశం కల్పించటం








కోసం ఈ ఉచిత ప్రవేశం నిర్ణయం తీసుకున్నామని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు పెద్ద ఎత్తిన ఉపయోగించుకున్నారని తెలిపారు. నగర ప్రజల సంతోషంగా ఆనందంగా గడిపేందుకు వి ఎం ఆర్ డి ఎ పార్క్ ల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ కాళ్ల నగేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**పద్మనాభం, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** మండల మాజీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్. జన్మదిన వేడుకలు మద్ది గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం మద్ది రామాలయం నుంచి కార్యకర్తలు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించి నగేష్ కుమార్ నివాసానికి చేరుకొని భారీ కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలో గల 22 పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు యువకులు వచ్చి ఈ వేడుకల్లో పాల్గొని నగేష్ కుమార్ ను శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మరిన్ని పుట్టినరోజులు చేసుకోవాలని ఆయన ఆశీర్వదించారు. అనతి కాలములోనే అందరి మన్ననలు పొంది అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా అందరినీ కలుపుకుంటూ గ్రామస్థాయి నుండి పార్టీ పురోభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని నగేష్ కుమార్ సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాళ్ల పద్మ, మాజీ సర్పంచ్ కాళ్ళ సత్యవతి, భీమిలి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి పెద్ద ఎర్రి నాయుడు, తెలుగుదేశం నాయకులు బుగత శ్రీనివాసరావు ( బుజ్జి), బు గత ప్రకాష్, కాళ్ల రామారావు, మొకర సన్నిబాబు, కే సన్యాసినాయుడు, సిద్ధాంతి వెంకట రావు, వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారి కి సారె




**విశాఖ సిటీ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్:** డెంకాడ వీధిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పోల్లమాంబ అమ్మవారి మహోత్సవాలు సందర్భంగా శనివారం మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమాన్ని శ్రీ పోలమాంబ మాలకుల సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాలు నవంబర్ 18 వ తారీకు వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆశీర్వదించారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం..



డుంబ్రిగుడ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యమని డిఎంహెచ్వో కృష్ణమూర్తి అన్నారు.మండలంలోని కిల్లో గుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డీఎంహెచ్వో కృష్ణమూర్తి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కిరణ్ సందర్శించి రికార్డులను తనిఖీ చేసి సమస్యలు అడిగి తెలుసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం సున్నం మెట్ట గ్రామంలో నిర్వహించిన ఫిజీషియన్ క్యాంపులో ఆయన సందర్శించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సున్నమెట్ట గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు చెప్పారు. ఎటువంటి జబ్బు జ్వరాలు వచ్చిన తక్షణమే వైద్య సిబ్బందికి తెలియపరచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ్రయించి మందు మాకులు వినియోగించుకోవాలని చెప్పారు.

## బ్రేక్ ఫెయిల్ అయి లోయలకు దూసుకెళ్లిన వాహనం



అనంతగిరి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: అనంతగిరి మండలం లో గల ప్రముఖ పర్యాటక,కేంద్రమైన బొర్రా గుహలు, వీక్షించడానికి. విశాఖపట్నం నుంచి వస్తున్నటువంటి పర్యాటకుల AP39cp 5091 baleno వాహనం బొర్రా సమీపంలో గల రైల్వే గేట్ వద్ద బ్రేక్ ఫెయిల్ అయి,సమీపంలో గల గుట్ట వద్దకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెనకాల సీట్ లో ఉన్న వ్యక్తికి, తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన చుట్టుపక్కన వాహాదారులు సమీపంలో గల ఆసుపత్రికి తరలించారు.



## ద్విచక్ర వాహనం బోల్తా

### – యువకుడు మృతి

చింతపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వాహన చోదకుడు, మృత్యు వాత పడిన సంఘటన చింతపల్లి మండలం పెంటపాడు గ్రామ, సమీప వంతెన వద్ద శనివారం చోటు చేసుకుంది. ఈ మేరకు ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం అడ్డతీగల మండలం సోములపాడు గ్రామానికి చెందిన వాసురెడ్డి దావీదు (27), గూడెం కొత్తవీధి మండలం సురవరం గ్రామా నికి చెందిన చుంద్రు వారి అమ్మాయి ని వివాహం చేసు కొని జీవనం సాగిస్తున్నాడు. వీరికి మూడేళ్ల బాబు ఉన్నాడు. కొయ్యూరు సమీపం లో బంధువుల చావు కార్య క్రమానికి వెళ్లిన దావీదు ఆ కార్య క్రమాన్ని ముగించుకొని వచ్చి ఇంట్లో స్నానం చేయ కుండా చింతపల్లిలో పని ఉంద ని చెప్పి, ద్విచక్ర వాహనం పై అత్తవారింటికి బయలుదేరాడు. ఈ క్రమంలో కుమారునికి చిన్న సైకిల్ కొన్న దావీదు దానిని, ద్విచక్ర వాహనంపై పెట్టుకుని వాహనం నడుపు తుండగా ద్విచక్ర వాహనం హ్యాండిల్ సక్రమంగా తిరిగేందుకు ఆ సైకిలు అడ్డంకి గా మారడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వంతెన వద్ద నున్న గోడను బలంగా ఢీకొట్టడం తో దావీదు మృతి చెంది నట్లు స్థానికులు చెబుతున్నారు..

## విద్యార్థులకు మంచి విద్య అందించాలి



పెదబయలు, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: ప్రాథమిక దశలోనే గిరిజన విద్యార్థులకు మంచి విద్య అందించాలని అరకు వేలి ఎమ్మెల్యే రేగమ్మత్యాలింగం కోరారు శనివారం మండలంలో నీ బొండపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించారు తరగ తి గదులకు వెళ్లి విద్యార్థులకు పుస్తకాలు చదివిస్తే, విద్యార్థులు చదవటం తడబడటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి మంచి విద్య అందించాలని సూచించారు. అనంతరం నిట్టపుట్టు ఎంపీపీ పాఠశాలలో సందర్శించారు, పాఠశాల పరిస్థితులను స్థానికుల ద్వారా అడిగితెలుసుకున్నారు. నిట్టపుట్టు పాఠశాలలో బిల్డింగ్ కు రేకులు కూడ లేకపోవటంతో సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి స్కూల్ బిల్డింగ్ లో నూతన రేకులు వేయాలి ఆదేశిం చారు. గ్రామస్తులతో మాట్లాడుతూ నూతన భవనం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. అనంతరం మగ్గంవీధి పాఠశాలలో సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ పై సభాపతి అయ్యన్న చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- నర్సీపట్నం మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలనే ఆలోచన సరికాదు
- ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసి బాలయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు గణబాబు



చింతపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ లో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన మహిళ లకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలనే ఆలోచన చేయడం శాసన సభాపతి అయ్యన్నపాత్రుడికి తగునా? అని, ఇటువంటి వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటిసి పోతురాజు బాల య్య, మండల పార్టీ అధ్యక్షు డు పాంగి గణబాబు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ పై శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలను బట్టి కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను, కావాలనే నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం లో ఏర్పాటు చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థ మవుతుందన్నారు.కాఫీ విరివి గా పండే చింతపల్లి, గూడెం కొత్త వీధి, జి మాడుగుల, పాడేరు ప్రాంతాలలో కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ పెట్ట కుండా ఎటువంటి కాఫీ ఉత్పత్తులు లేని మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలం శెట్టి పాలెం గ్రామంలో ఏర్పాటు చేయ డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. నేడు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేక గిరిజన యువత చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కనీసం ఈ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రాజెక్ట్ అయిన గిరిజన ప్రాంతం లో ఏర్పాటు చేసినట్ల యితే కొంతమంది కైనా ఉపాధి కలిగేదని వారు అభి ప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకున్న అధికార బలంతో గిరిజన ప్రాంతాల్లో నిర్మించే కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ ను తన నియోజకవర్గమైన శెట్టి పాలెం గ్రామంలోకి తరలించు కు పోయారన్నారు. గిరిజన ప్రాంతంపై కక్ష కట్టి శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు గిరిజన ప్రాంతానికి ఏ ప్రాజెక్టు వచ్చిన అడ్డుకుంటున్నారని వారు ఆవేదం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతం అంటేనే గిట్టని అయ్యన్న పాత్రుడు గతంలో గిరిజనులకు రక్షణ లాంటి 1/70 చట్టంపై అనుచిత వ్యాఖ్యలు చేసి గిరిజను ల ఆగ్రహానికి గురైన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను అయ్యన్న పాత్రుడు తన నియోజక వర్గానికి తరలించుకుపోతుంటే గిరిజన ప్రాంతంలోని కూటమి నాయకులు నోరు మెదపక పోవడం బాధ్యతారాహిత్యం అన్నారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మైదాన ప్రాంతానికి దాని పూర్తి బాధ్యత గిరిజన ప్రాంతంలో ఉన్న కూటమి నాయకులదేననే వారు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వము మెగా డి ఎస్ సి., పేరుతో గిరిజన నిరుద్యోగ యువతను నిలువునా ముంచిందని, అప్పుడు కూడా కూటమి నాయకులు నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. కూటమి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే గిరిజన ప్రాంతంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ తీసుకు రావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గిరిజన ద్రోహులుగా మిగిలి పోతారని అన్నారు.. గిరిజన ప్రాంతంలోనే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టకపోతే మైదాన ప్రాంతంలో పెట్టే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ కు గిరిజన ప్రాంతం నుండి ఒక్క కాఫీ గింజ కూడా వెళ్ళనీయకుండా చేయాలని దానికి ప్రతి గిరిజన రైతు కట్టుబడి ఉండాలన్నారు గిరిజనుల పక్షాన నిలబడ వలసిన గిరిజన సహకార సంస్థ ఎండీ, అయ్యన్న చెప్పినట్టు చేసి కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ ను అయ్యన్న పాత్రుని నియోజకవర్గంలో పెట్టడానికి కృషి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఇంత జరుగు తున్నా గిరిజన సహ కార సంస్థ చైర్మన్ మొద్దు నిద్ర లో ఉండడాన్ని వారు తప్పు పట్టారు.ఇంతకీ జిసిసి చైర్మన్ గిరిజన పక్షమా ? అయ్యన్న పాత్రుడు పక్షమా ? గిరిజన సమాజానికి తెలియ జేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పుడు ఉన్న పాడేరు, అరకు శాసన సభ్యులు,అరకు పార్లమెంటు సభ్యులు, గిరిజన మాజీ శాసన సభ్యులు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు గిరిజన ప్రాంతానికి జరుగు తున్న అన్యాయం పై ముక్త కంఠంతో స్పందించాలనీ ఈ సందర్భంగా వారు కోరారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ

### – వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు



చింతపల్లి, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాల ల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించడం జరుగు తుందని చింతపల్లి జడ్పీటిసి సభ్యు డు పోతురాజు బాలయ్య అన్నారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చింతపల్లి మండలం లో, వైసిపి పార్టీ అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో ముమ్మరం గా జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మండలంలోని శనివారం కొత్తపాలెం, లమ్మసింగి, కిటుముల పంచాయితీలలో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, ఆయా పంచాయ తీల సర్పంచ్ లు వనగల సోమ రత్నం, కే శాంతి కుమారి, గెమ్మెల రమణమ్మ, ఎంపీటీసీ లు రాజు లమ్మ,, నాగమణి, పద్మ, లంబసింగి మాజీ సర్పంచ్ కె రఘునాథ్, పార్టీ నాయకులతో కలసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడితే నేడు కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేసేందు కు ఆలోచన చేయడం దుర దృష్టకరమన్నారు. ఇటువంటి ప్రయత్నాలను ఆదిలోనే నియం త్రించాలని అన్నారు. ఈ ప్రయత్నం లో భాగంగా పార్టీ అధినేత ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని, ఈ ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షుడు వనగల బెన్నబాబు, సుర్ల అప్పారావు (బద్రి) , అల్లూరి జిల్లా యస్. ఆర్ .సి.పి. విద్యార్థి విభాగం అధ్యక్షులు లోచలి వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ దేపూరు గిరిబాబు , మల్లంగి సంధ్య ,వనుము పాపిడి రాజు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల సూకరాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ రైతులను ఆదుకోవాలని డిమాండ్



అరకులోయ, అక్టోబర్ 25, మేజర్‌న్యూస్: బెర్రీ బోరర్ తెగులు వల్ల నష్టపోయిన గిరిజన కాఫీ రైతులను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కాఫీ రైతు సంఘం జాతీయ నాయకుడు గెమ్మెలి.చిన్నబాబు,అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు పి.లక్కు డిమాండ్ చేశారు.అరకులోయలో కాఫీ రైతు సంఘం గిరిజన నాయకులు విలేకరులతో శనివారం మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా కాఫీ తోటలకు పురుగులు పట్టడంతో గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అరకులోయ మండలంలోని కొత్తభల్లుగుడ,చొంపి, పెదలబుడు,చినలబుడు, మాదల పంచాయతీల్లో గిరిజన రైతులు పండించిన కాఫీ పంటకు బెర్రీ బోరర్ తెగులు సోకిందని వారు చెప్పారు. 2,600 మంది గిరిజన రైతులకు నష్టపరిచే విధంగా మూడువేల ఎకరాల్లోని కాఫీ పంటకు తెగులు సోకిందని వారు వివరించారు.కాఫీ పంటపై ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తున్న గిరిజన రైతులు బెర్రీ బోరర్ తెగుళ్ల ఒక్కసారిగా కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తెగులు సోకిన కాఫీ కిలోకి 500 రూపాయలు, ఎకరాకు 5000 రూపాయలు వంతున నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించిన పాలకులు,అధికారులు ఆ ప్రకారంగా నేటికీ పరిహారం చెల్లించలేదన్నారు. భారీగా నష్టపోయిన రైతులకు గిట్టుబాటు అయ్యేలా పాడేరు ఐటిడిఏ ద్వారా నేరుగా పరిహారం చెల్లించడంతోపాటు కాఫీకి మద్దతు ధర ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అరకులోయ,పాడేరు, చింతపల్లిలలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.గిరిజన ప్రాంతంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే వేలాదిమంది యువతకు ఉపాధి దొరుకుతుందని గెమ్మెలి.చిన్నబాబు,పి.లక్కు అన్నారు.విలేకరుల సమావేశంలో అల్లూరి జిల్లా కాఫీ రైతు సంఘం సభ్యుడు పి.సురేష్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు మంజూరు

- హౌసింగ్ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు వెల్లడి
- స్థలం ఉండి ఇల్లు లేని వారు దరఖాస్తులు అందజేయాలి
- వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావు
- నవంబర్ 5వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 25, మేజర్న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం కింద ఇంతవరకు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వంగపండు అఖిల్ నాయుడు,వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావులు తెలిపారు. ఈమేరకు మండల గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్థలము ఉండి ఇల్లు లేని వారు దరఖాస్తులను అందజేయాల్సి ఉందన్నారు.గతంలో ప్రభుత్వం నుండి పక్కా గృహాలు మంజూరు అయిన వారు అనార్హులని పేర్కొ న్నారు.నూతనంగా ఇంటి స్లాబ్ మరియు ఇల్లు పూర్తి చేసుకున్న వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకముకు అనర్హులని గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు,వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కరరావులు తెలిపారు.ఇల్లు మంజూరుకు సంబంధించి లక్షా ఎనభై వేల వేల రూపాయలు వార్షిక ఆదాయం ఉన్నవారు ఈపథకము కు అనర్హులని వెల్లడించారు.పక్కా గృహాలు కావలసినవారు భార్య, భర్తల ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు బ్యాంక్ అకౌంట్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు,కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ నెంబర్ ను అందజేయాల న్నారు.అదే విధము గా ఇల్లు మంజూరు నిమిత్తం సమీ పంలోని గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉందని గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావులు పేర్కొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు

- నాగేంద్రునికి పుట్టలు వద్ద భక్తి శ్రద్ధలతో పూజలు
- భక్తిశ్రద్ధలతో నాగేంద్రునికి పూజలు నిర్వహించిన భక్తులు



**పార్వతీపురం, అక్టోబర్ 25, మేజర్న్యూస్:** పార్వతీపురం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాగుల చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.కార్తీకమాసం శుక్లపక్షంలో వచ్చే చవితిని నాగుల చవితి అంటారు. నాగుల చవితి పండుగ సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈసందర్భంగా ఆయా గ్రామాల సమీపంలోని కళ్లాలు, మామిడితోటలు, తదితర ప్రదేశాల్లో ఉన్న పుట్టలు వద్దకు వెళ్లి నాగేంద్రు నికి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా నువ్వులతో తయారుచేసిన ఉండలతో పాటు, గుడ్లును పుట్టల్లో వేసి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేక పూజలు చేసారు.పార్వతీపురం పట్టణం తో పాటు మండల పరిధిలోని పెదబొండపల్లి, వెంకంపేట, చిన్నబొండపల్లి, యం ఆర్ నగరం, బంధలుప్పి, పుట్టురు, తాళ్ళబురిడీ, నర్సిపురం, సంగంవలస,తదితర గ్రామాల్లో నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పుట్టలు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం బాణాసంచాను కాల్చారు.

## పోలమాంబ ను దర్శించుకున్న బేబీ నాయన



**మక్కువ, అక్టోబర్ 26, మేజర్న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం , శంబర గ్రామంలో వేంచేసి ఉన్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారిని బొబ్బిలి శాసనసభ్యులు , రాజవంశీయులు బేబీ నాయన శనివారం నాడు దర్శించుకున్నారు. నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయనా పోలమాంబ అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శంబర ఎంపీటీసీ సభ్యులు తీళ్ల పోలినాయుడు తో పాటు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న బేబీ నాయన కు ఆలయ పూజారులు కండుతో సత్కరించారు. అమ్మవారిని దర్శించుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నేను వెంట శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు మినహా గ్రామానికి చెందిన మరి ఏ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరు కాకపోవడం విశేషం.!

## వై ఎస్ ఆర్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ

- ఆవిష్కరించిన వైకాపా కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు...
-కూర్మినాయుడు,వాసునాయుడు,అప్పలనాయుడు, వెంకటనాయుడు, సింహాచలం



**గరుగుబిల్లి, అక్టోబర్ 25, మేజర్న్యూస్:** మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్ట నున్న ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా ఈనెల 28న చేపట్టనున్న ప్రజా ఉద్యమం పోస్టర్లను మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతి రెడ్డి అచ్యుతరావుతోపాటు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు,మార్కొండ వాసునాయుడు, బొత్స అప్పల నాయుడు,మిరియాల సింహాచలం, అక్కేన వెంకటనాయుడు, ఉరిటి సూర్యనారాయణ, అల్లు సింహాచలం నాయుడు, మిరియాల జగ్గునాయు డు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత రావు మాట్లాడుతూ మెడికల్ కళాశా లల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తమ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగ న్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రజా ఉద్యమంలో భాగంగా ప్రస్తుతం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామా లలో త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభు త్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని వైకాపా కన్వీనర్ అచ్యుతరావు వెల్ల డించారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు

- పుట్టలు వద్ద భక్తి శ్రద్ధలతో పూజలు
- భక్తిశ్రద్ధలతో నాగేంద్రునికి పూజలు నిర్వహించిన భక్తులు



**గరుగుబిల్లి, అక్టోబర్ 25, మేజర్న్యూస్:** కార్తీకమాసం శుక్లపక్షంలో వచ్చే చవితిని నాగుల చవితి అంటారు. నాగుల చవితి పండుగ సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈసందర్భంగా ఆయా గ్రామాల సమీపంలోని కళ్లాలు, మామిడితోటలు, తదితర ప్రదేశాల్లో ఉన్న పుట్టలు వద్దకు వెళ్లి నాగేంద్రు నికి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా నువ్వులతో తయారుచేసిన ఉండలతో పాటు, గుడ్లును పుట్టల్లో వేసి మొక్కులు చెల్లించుకున్నారు.మండల పరిధిలోని గరుగుబిల్లి, మరుపెంట, రావుపల్లి ,పెద్దూరు, బురదవెంకటాపురం, గొట్టివలస , శివ్వాం, రావివలస, నాగూరు, లఖ నాపురం, ఉద్దవోలు, తోటపల్లి, గిజబ, తోటపల్లి, సంతోషపురం, మరుపెంట, సాంబన్నవలస, ఖడ్గవలస, గొల్లవానివలస తదితర గ్రామాల్లో నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పుట్టలు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం బాణాసంచాను కాల్చారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**సీతానగరం, అక్టోబర్ 25, మేజర్న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే పెద్ద ఎత్తున ప్రజలు పొలాల్లోని పుట్టలవద్ద నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లపాది సభ్యులంతా భక్తి శ్రద్ధలతో హాజరై ఉపవాసంతో ఉండిపూజలు చేశారు. ప్రకృతిని, అందులోని జంతువులను పూజించడం హిందువులకు అనాదిగా వస్తున్న ఆచారం. సమస్త జీవకోటిలో ఈశ్వరుడు ఉన్నాడని నమ్మకంతో, దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చవితి నాడు ఈశ్వరుని అలంకారమైన సర్పాలకు పూజిస్తే సర్వరోగాలు నయమవుతాయని, గర్భ దోశాలు పోతాయని,పంటలు బాగాపండుతాయనే నానుడితో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాగేంద్రునికి పాలు, గ్రుడ్లు, దంచిననూలుముద్ద, పసుపు కుంకుమ పత్రితో పూజలు చేశారు. దీంతో పాటు పూజలు నిర్వహించిన అనంతరం అక్కడే ఉన్న పుట్టమన్నును భక్తులు వారిచెవులకు అలంకరణ చేసుకోవడం నాగుల చవితి ప్రత్యేకతగా చెబుతున్నారు. దీన్ని పుట్ట బంగారంగా పిలుస్తామని పలువురు మహిళలు తెలిపారు.రాత్రిపూట దీపావళి తరహాలోనే పటాసులుపేల్చి ఉపవాసము చేస్తామని పలువురు మహిళలు చెప్పడం గమనార్హం.